నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.in
https://nirbhayavaartha.in

నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY



సంపుటి : 13 సంచిక : 189 రంగారెడ్డి | బుధవారం 11 నవంబర్ 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | 11-11-2026 November | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00

Circulated To: Hyderabad-Rangareddy-Nizamabad-Warangal-Mulugu-Yadadri-Nalgonda-Karimnagar-Khammam-Medak-Sangareddy-Siddipet-Medchal-Jagityal-Vemulawada

తెలంగాణకు రాహుల్ గాంధీ

గిగ్ వర్కర్లతో ప్రత్యేక సమావేశం.. : మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:



లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ త్వరలోనే తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ నెల 13 లేదా 14 తేదీల్లో ఆయన హైదరాబాద్‌కు రానున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. మంగళవారం ఢిల్లీలో రాహుల్ గాంధీతో సుమారు అరగంట పాటు సమావేశమైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీ 'భారత్ సమ్మిట్'లో పాల్గొననున్నారని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్‌లో గిగ్ వర్కర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ స్వయంగా కోరారని చెప్పారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం (గిగ్ యాక్ట్) తీసుకువచ్చిన నేపథ్యంలో, రాహుల్ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే, హైదరాబాద్‌లో 'సర్'కు వ్యతిరేకంగా నిర్వహించే సభతో పాటు, మెగా బీసీ ర్యాలీకి హాజరుకావాలని రాహుల్‌ను ఆహ్వానించామని, అయితే ఆ కార్యక్రమాల తేదీలు ఇంకా ఖరారు కాలేదని తెలిపారు. (మిగతా 3లో..)

డీఎస్పీల నియామకాల్లో పారదర్శకత పాటించాం: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, నిర్భయవార్త ప్రతినిధి : భవిష్యత్తు నిర్ణయించే వ్యవస్థపై విశ్వాసం సన్నగిల్లితే నియామకాల పట్ల అపనమ్మకం ఏర్పడుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే టీజీపీఎస్సీ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బి. వెంకటేశంను నియమించామని తెలిపారు. ఈ ప్రాంత విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉన్న అధికారి చైర్మన్‌గా ఉంటే వారి భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీల వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్లిష్టమైన పరిస్థితుల్లో డీఎస్పీల నియామకం చేపట్టామని వివరించారు. నోటిఫికేషన్ నుంచి నియామకాల వరకు ఈ ప్రభుత్వమే పూర్తి చేసిందని పేర్కొన్నారు. 2011లో గ్రూప్-1 నియామకాలు చేపట్టారని.. ఆ తర్వాత 2025 వరకు దాదాపు 13 ఏళ్లు తెలంగాణలో గ్రూప్-1 నియామకాలు చేపట్టలేదని గుర్తు చేశారు. (మిగతా 3లో..)

టీ బీజేపీకి బిగ్ బూస్ట్..

నితిన్ నబీన్ కరీంనగర్ పర్యటన తేదీ ఖరారు

లక్ష మందితో మహాపాదయాత్ర



నిర్భయవార్త ప్రతినిధి :కరీంనగర్:

తెలంగాణ రాష్ట్రంలో మరింత బలపడి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ క్షేత్రస్థాయిపై దృష్టి సారించింది. ఈ క్రమంలో అగ్రనేతలు రాష్ట్ర పర్యటనలకు సిద్ధమయ్యారు. ఇప్పటికే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాష్ట్రంలో పర్యటించగా తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ కరీంనగర్ పర్యటన ఖరారైంది. ఈనెల 18న ఆయన కరీంనగర్‌కు రానున్నారు. (మిగతా 3లో..)

కరవుతో ఇబ్బందుల్లో రైతులు..

పంట రుణాల రీషెడ్యూల్‌కు మంత్రి భట్టి ఆదేశాలు



నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:

రైతులకు బ్యాంకులు అండగా నిలవాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ప్రజాభవన్‌లో జరిగిన ప్రత్యేక రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి డిప్యూటీ సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొన్నాయని.. రైతులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు బ్యాంకులు ప్రత్యేక చొరవ చూపాలని.. అర్హులైన రైతుల పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని ఆదేశించారు.

ఆ పంటలకు రుణాలు అందించాలి

రబీ సీజన్‌కు కొత్త పంట రుణాలను సకాలంలో అందించాలని భట్టి సూచించారు. బ్యాంకుల చుట్టూ రైతులు తిరిగే పరిస్థితి ఉండకూడదని తెలిపారు. విద్య, గృహ రుణాల మంజూరులో బ్యాంకులు సానుకూలంగా ఉండాలని నిర్దేశించారు. ఎంఎస్ఎంఈ, మౌలిక (మిగతా 3లో..)

శబరిమల వెళ్లే అయ్యప్ప స్వాములకు అలర్ట్..

కేరళ ప్రభుత్వం కీలక ప్రకటన



(మిగతా 3లో..)

'ప్రణబ్ ప్రధాని కావాలనుకున్నారు'..

తన ఆత్మకథలో వెల్లడించిన సోనియా గాంధీ

ఢిల్లీ:నిర్భయవార్త ప్రతినిధి :



కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రధానమంత్రి కావాలనే ఆకాంక్షను కలిగి ఉండేవారా? ఈ ప్రశ్నకు సంబంధించి కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తన కొత్త పుస్తకంలో ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. 2010లో తనతో జరిగిన ఓ సంభాషణలో ప్రణబ్ ముఖర్జీ చేసిన వ్యాఖ్యలు తనను ఆశ్చర్యానికి గురిచేశాయని తెలిపారు. నాయకత్వంలో మార్పు రావాల్సిన సమయం వచ్చిందని ఆయన సూచించారని తెలిపారు.సోనియా గాంధీ రాసిన 526 పేజీల పుస్తకం 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' నవంబర్ 10న విడుదలైంది. ఇందులో తన వ్యక్తిగత జీవితంతో పాటు కాంగ్రెస్ రాజకీయాలు, యూపీఏ ప్రభుత్వంలో చోటుచేసుకున్న పరిణామాలు, మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీలతో తన అనుబంధం గురించి పలు విషయాలను వెల్లడించారు. 2010లో కొన్నిసార్లు ప్రణబ్ ముఖర్జీ తనతో ప్రత్యేకంగా మాట్లాడేవారని సోనియా గుర్తుచేసుకున్నారు. నాయకత్వంలో మార్పు రావాల్సిన సమయం వచ్చిందని ప్రణబ్ తనతో అన్నారని, ఆ మాటలను ప్రధానమంత్రి కావాలనే ఆయన చిరకాల కోరికకు సంకేతంగా అర్థం చేసుకున్నానని సోనియా రాశారు. ఆయన వ్యాఖ్యలకు తాను సున్నితంగా స్పందిస్తూ సంభాషణను మరో అంశం వైపు మళ్లించానని చెప్పారు. దీనివల్ల ప్రణబ్ ముఖర్జీ కొంత నిరాశ చెంది ఉండవచ్చన్నారు. అయినప్పటికీ తనతో ప్రణబ్ ఎప్పుడూ మంచిగానే ఉన్నారని తెలిపారు. ప్రణబ్ ముఖర్జీకి ప్రధానమంత్రి పదవి దక్కకపోయినా, 2012లో యూపీఏ కూటమి తరఫున రాష్ట్రపతి అభ్యర్థిగా కాంగ్రెస్ ఆయన పేరును ప్రకటించింది. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఆయన విజయం సాధించి భారత 13వ రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టారు.

'పుస్తకం చదవకుండానే విమర్శలా?'..

సోనియా ఆత్మకథపై బీజేపీకి శ్రీధర్ బాబు కౌంటర్



నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ రాసిన ఆత్మకథ బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్‌పై భారతీయ జనతా పార్టీ నాయకులు చేస్తున్న విమర్శలపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం ఆయన నగరంలో మీడియాతో మాట్లాడుతూ.. పుస్తకంలో ఏముందో కనీసం చదవకుండానే బీజేపీ నేతలు రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు గుప్పిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. సోనియాగాంధీ పుస్తకాన్ని క్షుణ్ణంగా చదివిన తర్వాత మాట్లాడితే అర్థం ఉంటుంది కానీ, చదవకుండానే రాజకీయం చేయడం సరికాదని మండిపడ్డారు. చారిత్రక పరిణామాలు, వ్యక్తిగత అనుభవాల ఆధారంగా రాసిన ఆత్మకథపై వాస్తవాలు తెలుసుకోకుండా అడ్డగోలుగా మాట్లాడటం బీజేపీ చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని శ్రీధర్ బాబు కామెంట్ చేశారు.
(మిగతా 3లో..)

దేశం గర్వించేలా ఖేలో ఇండియా..



అధికారులకు మంత్రి శ్రీహరి కీలక ఆదేశాలు

(మిగతా 3లో..)

నిర్భయవార్త

సంపాదకీయం


బుధవారం 11 నవంబర్ 2026

ప్రహసనంగా ప్రజాస్వామ్యం..

రాష్ట్రంలో జరిగిన మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ఆధిక్యం సాధించింది. కానీ, ఈ విజయాల వెనుక ఎన్నికల ప్రక్రియలో అడుగడుగునా పాలక కూటమి అనుసరించిన నిరంకుశ పద్ధతులను ప్రజాస్వామ్య వాదులు నిరసిస్తున్నారు. నామినేషన్ల దశ నుంచే ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను అడ్డుకోవడం, దాడులు చేయడం, బెదిరించడం, నామినేషన్ పత్రాలను చింపివేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. అధికారిక సమాచారం ప్రకారం మున్సిపల్ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా 261 కేసులు నమోదయ్యాయి. పరిషత్ ఎన్నికలలో నామినేషన్ల సందర్భంగా 13 జిల్లాల్లో 31 కేసులు నమోదయ్యాయి. పరిషత్ ఎన్నికల కేసులకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు రావాల్సిఉంది. పోలీసులు నమోదు చేసిన వాటిలో కొన్ని అధికారపక్షం బనాయించినవి కాగా, మిగిలినవి బెదిరింపులు, దౌర్జన్యాలు అధిగమించి స్టేషన్లదాకా వచ్చినవి! పోలీస్ స్టేషన్ దాకా రాలేని వారు, రాని వారు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. పోలింగ్ సమయంలోనూ ప్రతిపక్ష ఏజెంట్లను కేంద్రాల నుంచి బయటకు పంపడం, దాడులు, రిగ్గింగ్ వంటి ఆరోపణలతోపాటు కౌంటింగ్ సమయంలోనూ ఈ తరహా అక్రమాలకు పాల్పడ్డారంటూ వార్తలు రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఎన్నికల్లో గెలవడం ఒక ఎత్తయితే, ప్రత్యర్థులకు స్వేచ్ఛగా పోటీ చేసే అవకాశం కల్పించడం మరో ఎత్తు. రాష్ట్రంలో అటువంటి వాతావరణంలో ఎన్నికలు జరగలేదన్నది జనవాక్యం!పోలీస్ యంత్రాంగంతో పాటు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ వ్యవహార తీరు కూడా ఈ ఎన్నికల్లో ప్రశ్నార్థకంగా మారింది. అక్టోబరు 21న సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని, నామినేషన్లు దాఖలు చేయలేకపోయిన అభ్యర్థుల ఫిర్యాదులు, ఆధారాలను పరిశీలించి అవసరమైన చోట్ల గడువు పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఆ ఆదేశాల మేరకు అక్టోబరు 22న నాలుగు పట్టణ స్థానిక సంస్థల్లో నామినేషన్ల గడువును 48 గంటలు పొడిగించారు. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన మధ్యంతర ఆదేశాల తరువాత జరిగిన పరిషత్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగానూ అధికార కూటమి అక్రమాలు ఏ మాత్రం ఆగక పోవడం బరితెగింపునకు నిదర్శనం. నిజానికి ఎన్నికల సంఘం స్వతంత్రంగా, పారదర్శకంగా వ్యవహరించి ప్రతి ఫిర్యాదుపై నిష్పాక్షిక విచారణ జరపాల్సి ఉంది. అక్రమాలకు సంబంధించిన ఆధారాలను పరిశీలించి, తప్పు చేసినవారు ఏ పార్టీకి చెందినవారైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఆరోపణలు నిజమని తేలిన చోట నిబంధనల ప్రకారం రీపోలింగ్ నిర్వహించాలి. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టడం ఎన్నికల సంఘం, పోలీసు యంత్రాంగం బాధ్యత. అలా వ్యవహరించకుండా అత్యధిక చోట్ల పోలీసులు అధికార కూటమి కనుసన్నల్లో పనిచేశారన్నది జగద్విదితం. కొన్నిచోట్ల రిటర్నింగ్ ఆఫీసర్ల కస్టడీలో ఉన్న నామినేషన్ పత్రాలు, బి-ఫారాలు సైతం చించివేశారన్న ఆరోపణలు సత్యదూరం కాదు. ప్రభుత్వ అధికారులు, పోలీస్ యంత్రాంగం ప్రజలకు, ప్రజాస్వామ్యానికి విధేయులుగా వుండాలి తప్ప అధికారంలోని పార్టీకి సేవ చేయడానికి కాదు. అధికారపార్టీ ఒత్తిళ్ల మధ్య చట్ట ప్రకారం, నిజాయితీగా వ్యవహరించడం చిన్న ఉద్యోగులకి కొంత కష్టం కావచ్చు. కానీ, ఉన్నత స్థాయి అధికారులు సైతం ప్రలోభాలాకో, ఒత్తిళ్లకో తలొంచితే ఎలా? చిత్తశుద్ధితో, నిజాయితీగా పనిచేశామా లేదా అన్నది వారు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది.ఈ ఎన్నికలలో తాము బాధితులమని ఒక వైపు చెబుతూనే మరోవైపు తాము అధికారంలోకి వస్తే ఇదే తరహాలోనో, ఇంతకు రెండింతలుగానో వ్యవహరిస్తామని వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సంకేతాలు ఇవ్వడం ఏ మాత్రం సరికాదు.ప్రస్తుత ఎన్నికలు జరిగిన తీరును బీహార్‌తో పోలుస్తూ తాము అధికారంలోకి వస్తే దానినే కొనసాగిస్తామని చెప్పడంలో అర్థం ఏమిటి? రాష్ట్రాన్ని రావణకాష్టంలా రగిలించడంలో పోటీ పడితే ఇక అభివృద్ధి ఎక్కడ? ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలు నిర్వహించడం, మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం మాత్రమే కాదు. ప్రతిపక్షానికి పోటీ చేసే హక్కు, ప్రచారం చేసుకునే హక్కు, ప్రజలకు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం కల్పించాలి. ప్రజాస్వామ్యంలో ఇవి అంతర్భాగాలు. అధికార బలాన్ని, రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ప్రతిపక్షం గొంతు నొక్కడం, దానికి ప్రాతినిధ్యం లేకుండా చేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిది కాదు. స్థానిక సంస్థలు గ్రామీణ, పట్టణ ప్రజల సమస్యలను ప్రతిబింబించాలి. అది జరగాలంటే, ప్రతిపక్షం గొంతు వినిపించాలి. దీనికి భిన్నంగా అన్నీ అధికార కూటమికే దక్కాలన్న వైఖరి ఏ మాత్రం వాంఛనీయం కాదు. అధికార కూటమి ఎంత భయానక పరిస్థితులను సృష్టించినా, ఏమాత్రం భయపడకుండా గణనీయమైన స్థానాల్లో ప్రతిపక్షాన్ని ప్రజలు గెలిపించారు. డబ్బు, మద్యం వంటి అనేక అక్రమాలను తిరస్కరించి పరిమిత స్థానాల్లోనైనా వామపక్షాల అభ్యర్థులను ఎన్నుకోవడం అభినందనీయం. ఎన్నికల అక్రమాలను ప్రశ్నించడం, బాధితులకు అండగా నిలవడం, అధికార దుర్వినియోగాన్ని వ్యతిరేకించడం ప్రతి ఒక్కరి బాధ్యత! ఆ దిశలో ప్రజలను చైతన్య పరచాలి.

సామ్రాజ్యవాద దోపిడీ కొనసాగింపు కోసం...

పెట్టుబడిదారీ వ్యవస్థ నిలకడగా వృద్ధి సాధిస్తూ పోవాలంటే దానికి వెలుపలి నుంచి – అంటే పెట్టుబడిదారీ వృద్ధి క్రమానికి వెలుపలి నుంచి – ఉత్తేజపరచగల బాహ్య ప్రేరణ అవశ్యం. దీనికి కారణం ఉంది. పెట్టుబడిదారీ వ్యవస్థ ఎప్పుడూ ఆకస్మిక పెరుగుదలను, ఆ వెంటనే ఆకస్మిక పతనాన్ని చవిచూస్తూ కొనసాగుతుంది. ఆ వ్యవస్థ పూర్తి సామర్థ్యం వినియోగంలోకి వచ్చిన అనంతరం అధికోత్పత్తి సమస్య తలెత్తుతుంది. ఆ తర్వాత అది ఎదుర్కొనే పతనం దానంతట అదే అంతం కాదు. అటువంటి పతనం నుంచి ఆ వ్యవస్థ తనంతట తానే కోలుకోజాలదు. అటువంటి పరిస్థితుల్లో తాను ఏర్పాటు చేసుకున్న ఉత్పత్తి పరికరాలలో, యంత్రాలలో కొంత భాగాన్ని తానే ధ్వంసం చేసుకుని ఉత్పత్తి సామర్థ్యాన్ని కుదించుకుని అధికోత్పత్తి సమస్య నుండి బైట పడేందుకు అది ప్రయత్నిస్తుందని మార్క్స్ భావించాడు. అయితే ఆ విధంగా పరికరాల్లో కొంత భాగాన్ని పనికిరాకుండా చేయడం వలన ఆ మేరకు పెట్టుబడిదారులు పెట్టే ఖర్చు తగ్గిపోతుంది. పర్యవసానంగా ఆ మేరకు డిమాండ్ కూడా తగ్గుతుంది. అందుచేత సమస్య నుండి బైట పడడానికి వీలు కాదు. అందుకే పెరిగిన ఉత్పత్తికి కావలసిన డిమాండ్‌ను తన వ్యవస్థకు వెలుపల నుంచి తెచ్చుకోడానికి పెట్టుబడిదారీ విధానం పూనుకుంటుంది. అప్పుడే తన లాభాల వేటను అది కొనసాగించగలుగుతుంది. ఈ 'వెలుపలి మార్కెట్ల' కోసం పూనుకునే క్రమమే అది సామ్రాజ్యవాద దశకు చేరుకోడానికి దారి తీసింది.ఈ విధంగా వెలుపలి మార్కెట్లను చేజిక్కించుకునే క్రమమే ఇతర దేశాలను వలసలుగా మార్చేందుకు దారి తీసింది. ఆ వలసలలో అంతవరకూ ఉండిన చేతివృత్తులను, పరిశ్రమలను ధ్వంసం చేయడానికి దారి తీసింది. ఆ వలస దేశాలలోని చేతివృత్తులు కాని, స్థానిక పరిశ్రమలు కాని నాశనం కావడానికి బైటనుంచి సామ్రాజ్యవాద దేశాలు తెచ్చి గుమ్మరించిన సరుకుల పోటీ కారణం కాదు. నిర్బంధం ప్రయోగించడం ద్వారా సామ్రాజ్యవాదులు వలస దేశాల్లో తమ సరుకులకు అనుగుణంగా ఉండే మార్కెట్‌ను ఏర్పాటు చేసుకున్నారు. అలా నిర్బంధాన్ని ప్రయోగించడానికి వాళ్ళకి ఆ వలస దేశాల మీద ఆధిపత్యం చెలాయించడం అవసరం అయింది. ఆ విధంగా తమ పెట్టుబడిదారీ వ్యవస్థకు వెలుపల ఉన్న ప్రాంతాల నుండి తమకు అవసరమైన 'ఉత్తేజపరచగలిగిన' ప్రేరణను పొందగలిగింది. దానితోబాటు అదనంగా ఆ ప్రాంతాల నుండి ఆహారధాన్యాలను, ముడి సరుకులను కూడా పొందగలిగింది.అయితే, పెట్టుబడిదారీ వ్యవస్థకు వెలుపల ఉండే ప్రాంతాలకు పెట్టుబడిదారీ వ్యవస్థను ఇలా ఉత్తేజపరచగలిగే సామర్థ్యం క్రమేణా ఇగిరిపోతుంది. ఒకసారి ఏదైనా ప్రాంతం పెట్టుబడిదారీ ఉత్పత్తులతో ఆక్రమించబడిన తర్వాత అక్కడ కూడా పెట్టుబడిదారీ పద్ధతుల్లో వృద్ధి ప్రారంభం అవుతుంది. అక్కడ ఉత్పత్తి అయ్యే సరుకులకు కూడా 'వెలుపలి' మార్కెట్ అవసరమౌతుంది. అంతవరకూ పెట్టుబడిదారీ-పూర్వపు దశలో ఉండిన ప్రాంతాల మార్కెట్లన్నీ ఇలా ఇగిరిపోయి ఇక కొత్త మార్కెట్లు అనేవి ఎక్కడా లేకుండా పోయిన దశ వచ్చినప్పుడు ఇక పెట్టుబడి పోగుబడే క్రమం ముందుకు సాగదు. అటువంటి పరిస్థితి ఏర్పడే లోపే శ్రామికవర్గం ఆ వ్యవస్థను కూల్చివేయగలదని రోసా లగ్సెంబర్గ్ అభిప్రాయపడ్డారు.జాన్ మేనార్డ్ కీన్స్ అనే ఇంగ్లీషు ఆర్థికవేత్త దీనికొక ప్రత్యామ్నాయాన్ని ముందుకు తెచ్చాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలో అవసరమైన అదనపు డిమాండ్‌ను వెలుపలి నుండి పొందే బదులు రాజ్యమే పూనుకుని అదనపు ఖర్చు చేయడం ద్వారా ఆ డిమాండ్‌ను సృష్టించవచ్చునని ప్రతిపాదించాడు. రాజ్యం ఈ విధంగా చేయగల అదనపు ఖర్చును ఎప్పుడు అవసరమైతే అప్పుడు పెంచుకోవచ్చు, లేదా తగ్గించుకోనూవచ్చు. అటువంటి సర్దుబాటు చేయగల సామర్థ్యం ఉన్నప్పుడు ఇక పెట్టుబడిదారీ విధానం అధికోత్పత్తి సంక్షోభం తలెత్తకుండా నివారించగలుగుతుందని, అందువలన పెట్టుబడిదారీ వ్యవస్థ పతనాన్ని నివారించవచ్చునని చెప్పాడు. దాంతో చాలామంది ఆర్థికవేత్తలు ఇక పెట్టుబడిదారీ విధానం ఆర్థికంగా ఒడిదుడుకులను ఎదుర్కోనవసరం లేని విధంగా స్థిరంగా నిలదొక్కుకుంటుందని ఆశించారు. పెట్టుబడిదారీ వ్యవస్థను విమర్శించేవారు కూడా దాని ఆర్థిక వైరుధ్యాల ఊసు ఎత్తడం మాననుకుని ఆ వ్యవస్థ కొద్దిమంది మాత్రమే అంతకంతకూ ఎక్కువ సంపదను పోగేసుకుంటూ, ఎటువంటి సామాజిక బాధ్యతా లేకుండా ఎక్కువమందిని పేదరికంలోకి నెట్టడం వంటి నైతిక అంశాల మీదనే కేంద్రీకరించడం ప్రారంభించారు.అయితే ఈ విధంగా రాజ్యమే పెట్టుబడిదారీ వ్యవస్థకు కావలసిన ఆర్థిక ఉత్తేజాన్ని అందించి ప్రేరేపించడానికి కావలసిన అదనపు ఖర్చును చేయడం అనేది అన్ని సందర్భాల్లోను సాధ్యం కాదు. దేశంలోని సంన్నుల మీద అదనపు పన్నులు విధించి తద్వారా సేకరించిన ఆర్థిక వనరులను ఖర్చు చేసినప్పుడు, లేదా ద్రవ్యలోటును పెంచినప్పుడు మాత్రమే ఇది ఉత్తేజాన్ని మార్కెట్‌కు ఇవ్వగలుగుతుంది. అలా కాక, కార్మికుల మీద అదనపు పన్నులను విధిస్తే, దాని వలన మార్కెట్‌ను ఉత్తేజపరచడం సాధ్యం కాదు. ఎందుకంటే, కార్మికులు ఎటు తిరిగీ వారి ఆదాయాలను దాదాపు పూర్తిగా ఎప్పటికప్పుడు ఖర్చు చేసేస్తూనే వుంటారు. ఆ ఆదాయాల్లో కొంత భాగాన్ని అదనపు పన్నుల రూపంలో ప్రభుత్వం సేకరించి తాను ఖర్చు చేయడం వలన మార్కెట్లో అదనంగా డిమాండ్ పెరిగేది ఏమీ ఉండబోదు. ఇక సంపన్నుల మీద పన్ను అదనంగా వేయడమో, ద్రవ్యలోటును పెంచడమో చేయడం తప్ప మార్కెట్లో డిమాండ్‌ను పెంచడానికి వేరే దారులేమీ లేవు.కాని ఆ విధంగా తమ మీద అదనపు పన్నులను విధించడాన్ని పెట్టుబడిదారులు అంగీకరించరు. ఏదైనా అనివార్య పరిస్థితుల్లో, అది కూడా తాత్కాలికంగా మాత్రమే అందుకు వాళ్ళు తలొగ్గవచ్చు తప్ప తమ వద్ద నుండి ఎల్లకాలమూ ప్రభుత్వం ఆర్థిక వనరులను సేకరించే విధానాన్ని ఎన్నటికీ అంగీకరించరు. ద్రవ్యలోటును పెంచి ఖర్చు చేయడం కూడా వారికి అంగీకారం కాదు. పైగా ప్రపంచీకరణ అనంతరం అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి బలపడిన తర్వాత కీన్స్ చేసిన ఈ సూచనలకు దాని నుండి పూర్తి వ్యతిరేకత వచ్చింది.అందుచేత ఇప్పుడు నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థ మాంద్యంలో పూర్తిగా దిగబడిపోయి చిక్కుల్లో పడివున్నప్పుడు రాజ్యం ఆ పెట్టుబడిదారీ వ్యవస్థను కాపాడేందుకు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉంది. నయా ఉదారవాద విధానాలు ఉనికిలోకి రాకముందు, అంటే బడా పెట్టుబడి ప్రధానంగా ఏ దేశానికి ఆదేశంలోనే వ్యవహరిస్తున్నప్పుడు, అంటే రాజ్యం హద్దుల్లోనే అది ఉన్నప్పుడు, రాజ్యానికి దానిని అదుపు చేయగల సామర్థ్యం కొంత మేరకైనా ఉండేది. ఇప్పుడు అది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిగా కేంద్రీకృతం అయిన తర్వాత రాజ్యానికి ఆ సామర్థ్యం లేదు. అందుచేత కీన్స్ చెప్పిన పరిష్కారం ఇప్పుడు పని చేయదు.అంటే, ఇప్పుడు రాజ్యం ఏమీ చేయలేదని నిర్ధారించకూడదు. సైనిక వ్యయం పెంచడం వంటి విషయాల్లో రాజ్యం పాత్ర ఉంటుంది. అలా పెరిగే వ్యయం వలన అదనపు డిమాండ్ కూడా ఏర్పడవచ్చు. నాటో దేశాలన్నీ తమ సైనిక వ్యయాలను తమ తమ జిడిపిలలో 5 శాతం వరకూ ఉండేలా పెంచాలని ఇటీవల డొనాల్డ్ ట్రంప్ సూచించాడు. ఒక్క స్పెయిన్ మినహా ఏ ఇతర నాటో సభ్య దేశమూ ఈ సూచనను గట్టిగా వ్యతిరేకించినది లేదు. అయితే, వీటిలో ఏ దేశమూ ఈ అదనపు సైనిక వ్యయం కోసం తమ బడ్జెట్ల ద్రవ్య లోటును పెంచినదీ లేదు. అవన్నీ ప్రజల సంక్షేమ పద్దుల్లో కోతలు పెట్టి సైనిక వ్యయాన్ని పెంచేందుకు పూనుకున్నాయి. అందువలన మొత్తం మీద చూసినప్పుడు అదనపు డిమాండ్‌ను సృష్టించినది ఏమీ లేదు. అందువలన ఆర్థిక మాంద్యం నుండి బైటపడే దారి దొరికినదీ లేదు.మరి ఆర్థిక మాంద్యం నుండి బైట పడేందుకు నయా ఉదార పెట్టుబడిదారీ వ్యవస్థ ముందు ఉన్న దారి ఏది? డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్న కొన్ని చర్యలను పరిశీలిస్తే మనకి సమాధానం దొరకవచ్చు. అలా పరిశీలించినప్పుడు లభించే సమాధానం ఒక్కటే. 'ఈ వ్యవస్థ తనను తానే మింగివేస్తోంది'!తక్కిన పెట్టుబడిదారీ దేశాల పట్ల సైతం అమెరికా వ్యవహరిస్తున్న విధానం అమెరికా ప్రయోజనాలకే పెద్ద పీట వేసేవిధంగా ఉంది. మరీ ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాల విషయంలో ఇది కనిపిస్తోంది. ఈ దేశాల మార్కెట్లు గతంలో పెట్టుబడిదారీ-పూర్వపు దశలో ఉన్న కాలంలో ఆ దేశాలను తమ వలసలుగా ఆక్రమించుకుని తద్వారా తమ మార్కెట్లకు కావలసిన అదనపు 'ఉత్తేజాన్ని' సంగ్రహించాయి సామ్రాజ్యవాద దేశాలు. ఇప్పుడు దాని స్థానంలో అత్యంత సంపన్న పెట్టుబడిదారీ దేశాలు సాపేక్షంగా వెనుకబడ్డ మూడవ ప్రపంచ దేశాల మార్కెట్లను కబళించి అదనపు 'ఉత్తేజాన్ని' పొందేందుకు సిద్ధమయ్యాయి.పెట్టుబడిదారీ వ్యవస్థలో సాధారణ నియమం ప్రకారం పెట్టుబడిదారీ దేశాలన్నీ మార్కెట్ల కోసం పరస్పరం పోటీ పడతాయి. ఇది నిరంతరాయంగా సాగే పోటీగా ఉంటుంది. ఈ పోటీ ఉండడం న్యాయమే కదా అని అనుకునేవారు ఉన్నారు. ఇటువంటి పోటీకి, సామ్రాజ్యవాదానికి సంబంధం లేదని అనుకుంటారు వారు. కాని అది పూర్తిగా పొరపాటు అభిప్రాయం. వాస్తవానికి అటువంటి న్యాయమైన పోటీయే గనుక ఉండినట్లైతే ఇప్పుడు మూడవ ప్రపంచ దేశాలు అమెరికాను ఆ పోటీలో వెనక్కి నెట్టివేసి తాము ముందుకు దూసుకుపోగలిగిన స్థితిలో ఉన్నాయి (అమెరికన్ ప్రభుత్వం భారీ సబ్సిడీలు అందించిన రంగాలలో తప్ప- అంటే తమ దేశపు రైతులకు అందించే భారీ సబ్సిడీల వంటివి). అందుచేత ఇప్పుడు అమెరికా తన దేశానికి వెలుపల ఉన్న మార్కెట్లను బలవంతాన, నిర్బంధంగా చేజిక్కించుకోడానికి పూనుకుంటోంది.ఇలా బలవంతం చేసేందుకు అమెరికా రెండు పద్ధతులను ఉపయోగిస్తోంది. మొదటిది 'ఏకపక్ష సుంకాలు (వన్ వే టారిఫ్స్). అంటే, తన దేశంలోకి మూడవ ప్రపంచ దేశాల నుండి వచ్చే సరుకులమీద అమెరికా సుంకాలను పెంచుతోంది. అదే సమయంలో ఆ మూడవ ప్రపంచ దేశాల లోకి తాను పంపే సరుకుల మీద పన్నులను పెంచకూడదంటూ ఆంక్షలు విధిస్తోంది. ఇక రెండవ పద్ధతి 'బలవంతపు దిగుమతులు' (వన్ వే ఇంపోర్ట్ ఆబ్లిగేషన్స్). ప్రతీ మూడవ ప్రపంచ దేశమూ అమెరికా నుండి తప్పనిసరిగా, తనకు అవసరం ఉన్నా లేకపోయినా, దిగుమతులు చేసుకోవలసిందేనంటూ ఆ దిగుమతుల లక్ష్యాలను అమెరికాయే ఏకపక్షంగా నిర్ణయిస్తోంది. కాని అదే సమయంలో తాను ఆ మూడవ ప్రపంచ దేశం నుండి దిగుమతి చేసుకునే సరుకుల పరిమాణానికి నిర్దిష్ట లక్ష్యం అంటూ ఏమీ లేదు.అమెరికా-ఇండియా కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంలో ఈ రెండు అంశాలూ ఉన్నాయి. అయితే ఆ ఒప్పందాన్ని ఇటీవల అమెరికా లోని ఒక కోర్టు కొట్టివేసింది. అందుచేత మళ్ళీ మరొక దఫా చర్చలు జరుగుతున్నాయి. ఒప్పందం దాదాపు పూర్తి కావచ్చినట్టు తెలుస్తోంది. ఆ ఒప్పందం బహిర్గతం అయిన తర్వాత మనకి అందులో అమెరికా అనుసరిస్తున్న రెండు రకాల నిర్బంధ పద్ధతులనూ చూడవచ్చు.



– ప్రభాత్ పట్నాయక్

టీకా రక్షణ కవచం

"చికిత్స కన్న నివారణే మిన్న" అనే నినాదం అనాదిగా వింటూనే ఉన్నాం. ప్రాణాంతక వ్యాధులను జీవిత కాలంపాటు తరిమేయగల రక్షణ కవచం టీకా. అందరికీ టీకాలను వేయించే ప్రయత్నాలు చేయడం మన కనీస బాధ్యత. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం, ప్రతి ఏటా 20 నుంచి 30 లక్షల మంది పిల్లలు చనిపోవడం గమనించారు. 1974 నుంచి నేటి వరకు టీకాలు వేయడం వల్ల కనీసం 15.4 కోట్ల మంది ప్రాణాలు రక్షించబడ్డాయి. చిన్నతనంలోనే టీకాలు వేయించడం వల్ల డిప్తీరియా, టెటనస్, పోలియో, మీజిల్స్ (తట్టు), కోవిడ్-19, న్యుమోనియా, రోటావైరస్ డయేరియా లాంటి పలు ప్రమాదకర వ్యాధులకు జీవిత కాల అడ్డుకట్ట వేయబడింది. సులభంగా ప్రయోగించే చవకైన, అత్యంత ప్రభావిత టీకాలతో పౌర సమాజానికి జీవితకాల సురక్ష కవచం ఏర్పడుతుంది. ?జాతీయ టీకా దినం వేదికగా టీకా ఔషధాల పట్ల అవగాహన, టీకాల పట్ల భయాలను లేదా అపార్థాలను తొలగించడం, టీకా ఉద్యమంలో భాగం కావడం, ప్రభుత్వ టీకా కార్యక్రమాలకు ప్రచారం నిర్వహించడం, టీకా ఉద్యమానికి తమ సేవలను అందిస్తున్న వైద్య ఆరోగ్య కార్యకర్తలను సన్మానించుకోవడం నిరంతరం కొనసాగాలి. ప్రమాదకర అంటురోగాల కట్టడి, శిశు మరణాలను తగ్గించడం, సామాజిక ఆరోగ్య భాగ్యాలను పెంచడం, చవకగా టీకాలను అందుబాటులో ఉంచడం, సమాజ రోగనిరోధకా శక్తిని పెంచడం లాంటి ప్రధాన లక్ష్యాలతో కొనసాగుతున్న టీకా ఉద్యమాలను ప్రోత్సహించడం, సమాజ చైతన్యానికి పూనుకోవడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహిద్దాం.



డీఎస్సీల నియామకాల్లో పారదర్శకత పాటించాం: సీఎం రేవంత్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

కొన్ని నెలలు ఆలస్యమైతేనే ఏళ్ల కోల్పోయామనే బాధ కలుగుతుందని అన్నారు.టీజీపీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ ఇచ్చినా.. ప్రశ్నాపత్రాలు, ఇతర అంశాల్లో జరిగిన గందరగోళం అందరికీ తెలుసునని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు ఆ రోజు బాధితులు.. ఆనాటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, నిర్లక్ష్యం చాలా మందికి కష్టనష్టాలు మిగిల్చిందని తెలిపారు. తాను ముఖ్యమంత్రి కాగానే టీజీపీఎస్సీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించానని గుర్తు చేసుకున్నారు. గతంలో టీజీపీఎస్సీలో సభ్యులుగా పనిచేసిన వారిలో ఆర్ఎంపీ డాక్టర్లు లాంటి వాళ్లు కూడా ఉన్నారని వివరించారు. రాజకీయ పునరావాస కేంద్రంగా టీజీపీఎస్సీ తయారైందని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అవగాహన లేని వాళ్లను సభ్యులుగా నియమించడమే ప్రభుత్వం చేసిన తప్పు అని పేర్కొన్నారు. యూపీఎస్సీ చేపట్టిన విధి విధానాలను అధ్యయనం చేసి టీజీపీఎస్సీని ఆ తరహాలో రూపొందించామని అన్నారు. అందుకోసం యూపీఎస్సీకి స్వయంగా వెళ్లి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నామని చెప్పారు. టీజీపీఎస్సీ మొదటి చైర్మన్‌గా రిటైర్డ్ డీజీపీ మహేందర్ రెడ్డిని నియమించామని వివరించారు. పోటీ పరీక్షలు నిర్వహించడంలో అనుభవం కలిగిన వాళ్లను, చిత్తశుద్ధి ఉన్నవాళ్లను బోర్డు సభ్యులుగా నియమించామని సోదాహరణగా వివరించారు. 563 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే 562 మంది జాయిన్ అయ్యారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 112 మంది డీఎస్సీల నియామకం చాలా పెద్ద విషయమని అన్నారు. నియామకాల్లో ప్రభుత్వం పూర్తి స్థాయిలో పారదర్శకత పాటించిందని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వారి పిల్లలు కూడా ఈ నియామకాల్లో ఉన్నారంటే తమ ప్రభుత్వ పారదర్శకత అర్థమవుతుందని తెలిపారు. ఈ నియామకాలపై కొందరు పని గట్టుకుని ఎన్నో ఆరోపణలు చేశారని మండిపడ్డారు. అయితే తమకు రాజకీయ ఆరోపణలు కొత్త కాదని.. కానీ మీకు ఇది చాలా ఆందోళన కలిగించిందని చెప్పారు. ఈ అవకాశం కూడా జారిపోతుందేమోనని ఆందోళన చెందారని అన్నారు. డీఎస్సీల తరపున సుప్రీంకోర్టు వరకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్లిందని వివరించారు. నిష్ణాతులైన న్యాయవాదులతో వాదించి డీఎస్సీల నియామకాన్ని సాధించామని గుర్తు చేశారు.నాలెడ్జ్, చిత్తశుద్ధి, అంకితభావం మీ అందరినీ ఇక్కడ కూర్చోబెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ నేపథ్యాన్ని మరిచిపోవద్దని శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీలకు ఆయన హితవు పలికారు. మన నేపథ్యాన్ని మరిచిపోతే మన హోదాకు న్యాయం చేయలేమన్నారు. మీరు ఏ ఉద్దేశంతో పోలీస్ శాఖలో చేరారో దాన్ని మరిచిపోవద్దని స్పష్టం చేశారు. లక్ష్యం పెట్టుకుని కష్టపడ్డారు కాబట్టే ఈ హోదాకు చేరుకున్నారని శిక్షణ డీఎస్పీలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇక ముందు రెండో అధ్యాయం ప్రారంభం కాబోతుంది.. ఇది మీ జీవితాల్లో చాలా ముఖ్యమని తెలిపారు. వచ్చే ముప్పై ఏళ్ల తెలంగాణ భవిష్యత్తును ఏ దిశగా నడిపించాలో అది మీ చేతుల్లోనే ఉందని వారికి సీఎం రేవంత్ సూచించారు.ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఉండే పెద్ద హోదా మీదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మీ ఫీడ్ బ్యాక్, నిర్ణయాలే ప్రభుత్వ పనితీరుకు గీటురాయిగా మారుతుందని చెప్పారు. మీరు నిటారుగా నిలబడి డ్యూటీ చేస్తే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ట పెరుగుతుందన్నారు.



నిజాయితీగా డ్యూటీ చేయాలి.. బాధ్యతను గుర్తించి పనిచేయాలని ప్రభుత్వం కోరుకుంటోందని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా మొదట గుర్తుకు వచ్చేది పోలీసు వ్యవస్థలేనని గుర్తు చేశారు. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ ఫోర్స్‌ను తీసుకువచ్చి అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఫుడ్ సేఫ్టీ, ట్రాఫిక్, డ్రగ్స్ కంట్రోల్, సైబర్ క్రైమ్‌ల కోసం సరికొత్త వ్యవస్థలను తీసుకువచ్చామని వివరించారు. అవసరమైతే నూతన డీఎస్పీలను అధ్యయనం కోసం విదేశాలకు పంపిస్తామని స్పష్టం చేశారు. తమ ఫిట్‌నెస్‌పై మరింత ఫోకస్ పెట్టాలని ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

శబరిమల వెళ్లే అయ్యప్ప స్వాములకు అలర్ట్..

జాతీయం:

శబరిమల యాత్రకు సిద్ధమవుతున్న అయ్యప్ప స్వామి భక్తులకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం, తిరువాంకూర్ దేవస్వం బోర్డు అధికారులు అత్యంత కీలకమైన సూచనలు జారీ చేశారు. శబరిమలలో స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులు ముందస్తుగా ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవడం తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు.

వర్చువల్ క్యూ స్లాట్

శబరిమల శబరిమల క్షేత్రంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి, ప్రశాంత దర్శనం కల్పించేందుకు వర్చువల్ క్యూ విధానాన్ని అమలు చేస్తున్నారు. భక్తులు తమ యాత్ర ప్లాన్ చేసుకునే ముందే శబరిమల అధికారిక పోర్టల్ ద్వారా వర్చువల్ క్యూ స్లాట్‌ను ఖరారు చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకోకుండా నేరుగా వచ్చే భక్తులకు దర్శన సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. భక్తులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా ఎంతో సులభంగా ఆన్‌లైన్ బుకింగ్ చేసుకునేందుకు వీలుగా అధికారులు ఓ ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్‌ను విడుదల చేశారు. భక్తులు తమ స్మార్ట్‌ఫోన్‌తో ఆ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా నేరుగా శబరిమల అధికారిక ఆన్‌లైన్ పోర్టల్‌కు చేరుకోవచ్చు. అక్కడ తమ వివరాలు, ఆధార్ కార్డు, ఇతర గుర్తింపు కార్డు నమోదు చేసి ఉచితంగా వర్చువల్ క్యూ స్లాట్‌ను బుక్ చేసుకోవచ్చు. మండల-మకరవిలక్కు ఉత్సవాల సీజన్ ప్రారంభమవుతున్న వేళ, దేశ నలుమూలల నుంచి వచ్చే అయ్యప్ప భక్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, ముందస్తుగా వర్చువల్ క్యూ స్లాట్‌లు నమోదు చేసుకుని సహకరించాలని అధికారులు కోరారు.

దేశం గర్వించేలా ఖేలో ఇండియా..

నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:

ఖేలో ఇండియా నిర్వహణపై మంత్రి వాకిటి శ్రీహరి మంగళవారం సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. దేశం గర్వించేలా ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతోనే తెలంగాణలో ఖేలో ఇండియా నిర్వహించేందుకు అవకాశం వచ్చిందన్నారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి భవిష్యత్ తరాలకు అందించాలని తెలిపారు. ఈ విషయంలో డిప్యూటీ కలెక్టర్లకు పూర్తి అధికారాలు ఇస్తున్నట్లు వెల్లడించారు.అనవసర ఖర్చులు వద్దని.. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధించాలని మంత్రి చెప్పుకొచ్చారు. యువతను రీల్స్, బెట్టింగ్ మహమ్మారి నుంచి బయటకు తీసుకురావాలని డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి వాకిటి శ్రీహరి సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ స్పెషల్ సీఎస్ వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ వీసీడఎండీ సోనిబాలాదేవి, వివిధ జిల్లాల డిప్యూటీ కలెక్టర్లు, స్పోర్ట్స్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

'పుస్తకం చదవకుండానే విమర్శలా?'..

(మొదటిపేజీ తరువాయి)

భారత్ సమ్మిట్‌తో రాష్ట్రానికి గ్లోబల్ గుర్తింపు..

ఇదే సందర్భంగా ఈ నెల 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మక 'భారత్ సమ్మిట్ 2026'పై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఈ సదస్సు తెలంగాణ అభివృద్ధికి గొప్ప ఊతాన్నిస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఇన్వెస్టర్లు, నిపుణులు విచ్చేసి కీలక అంశాలపై చర్చిస్తారని వెల్లడించారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ పారిశ్రామిక విధానాలను చాటి చెప్పడానికి, రాష్ట్రానికి గ్లోబల్ గుర్తింపు తీసుకురావడానికి ఈ భారత్ సమ్మిట్ ఎంతగానో ఉపయోగపడుతుందని శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు.

టీ బీజేపీకి బిగ్ బూస్ట్..

(మొదటిపేజీ తరువాయి)

'సర్' పేరిట రాజ్యాంగ సంస్థలపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు నిర్వహించే పాదయాత్రకు హాజరై ప్రసంగించనున్నారు. నితిన్ నబిన్ తొలిసారి కరీంనగర్ రానున్న నేపథ్యంలో కనీవినీ ఎరగని రీతిలో "మహా పాదయాత్ర'ను సక్సెస్ చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు. ఈ మేరకు పాదయాత్రకు సంబధించిన ఏర్పాట్లపై చర్చించేందుకు మంగళవారం ఎంపీ కార్యాలయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కోర్ కమిటీ నేతలతో కేంద్ర మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు.

లక్షమందితో మహాపాదయాత్ర:

నితిన్ నబీన్ పర్యటన సందర్భంగా లక్ష మందితో కరీంనగర్?లో 'మహా పాదయాత్ర' నిర్వహించాలని బండి సంజయ్ సిద్ధమయ్యారు. గాంధీ సర్కిల్, వైశ్యా భవన్ నుండి టవర్ సర్కిల్ మీదుగా కమాన్ దాకా నిర్వహించే ఈ పాదయాత్రలో లక్ష మందితో కలిసి నితిన్ నబిన్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, బండి సంజయ్ అడుగులో అడుగు వేయనున్నారు. ఈ మేరకు మంగళవారం జరిగిన సన్నాహక సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. నితిన్ నబిన్ తొలిసారి కరీంనగర్ వస్తున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా కరీంనగర్ పేరు మారుమోగేలా మహా పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పాదయాత్రపై విస్తృత ప్రచారం:

'సర్' పై కాంగ్రెస్, ఇండీ కూటమి పేరుతో విపక్షాలు లేనిపోని దుష్ప్రచారం చేస్తూ ఎన్నికల సంఘాన్ని నీరుగార్చే కుట్రలతో రాజ్యంగ సంస్థలపై దాడి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకే నితిన్ నబిన్ కరీంనగర్ వస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న పాదయాత్ర ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని కనీసం లక్ష మంది ఈ యాత్రకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు కూడా హాజరుకానున్న నేపథ్యంలో పోలింగ్ బూత్ కేంద్రాల నుండి శక్తి కేంద్రాలు, మండలాల వారీగా సమావేశాలు నిర్వహించాలని కోరారు. మీడియా, సోషల్ మీడియా ద్వారా మహా పాదయాత్రపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

తెలంగాణకు రాహుల్ గాంధీ

(మొదటిపేజీ తరువాయి)

ఓబీసీ ప్రాతినిధ్యం, పార్టీ కార్యక్రమాలపై చర్చ

రాహుల్ గాంధీతో జరిగిన సమావేశంలో ప్రధానంగా ఓబీసీల అంశం, వారికి కల్పిస్తున్న ప్రాతినిధ్యంపై చర్చించినట్లు టీపీసీసీ చీఫ్ పేర్కొన్నారు. తెలంగాణలో పీసీసీ అమలు చేస్తున్న కార్యక్రమాలపై రాహుల్‌కు నివేదిక సమర్పించినట్లు తెలిపారు. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగతంగా కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాలను ఆయనకు వివరించామన్నారు.

నవంబర్‌లో నామినేటెడ్ పోస్టుల భర్తీ:

రాష్ట్ర కాంగ్రెస్ నేతల మధ్య ఉన్న గొడవలు, పంచాయితీలపై రాహుల్ గాంధీతో ఎలాంటి చర్చ జరగలేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఆ వ్యవహారాలను పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చూసుకుంటారని తెలిపారు. ఇక నవంబర్ నెలలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ఆయన ప్రకటించారు. మరోవైపు, సోనియా గాంధీ ఆత్మకథను తాము స్వాగతిస్తున్నామని, తెలంగాణలో ఆ పుస్తకంపై ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

ఓయూ ఆర్ట్స్ క్యాంటీన్‌లో తెలంగాణ గిరిజన ఉద్యమకారుల ఆత్మీయ కలయిక



నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:

తెలంగాణ గిరిజన ఉద్యమకారులు, వివిధ గిరిజన సంఘాల ముఖ్య నాయకులు సుదీర్ఘ విరామం అనంతరం ఓయూ ఆర్ట్స్ కాలేజీ క్యాంటీన్ వేదికగా సమావేశమయ్యారు. గతంలో ఉద్యమాలకు వేదికగా నిలిచిన ఆర్ట్స్ క్యాంటీన్‌లో మంగళవారం నాడు జరిగిన ఈ భేటీ ఉద్యమ జ్ఞాపకాలను నెమరువేసుకోవడానికి, ప్రస్తుత గిరిజన సమస్యలపై చర్చించడానికి వేదికైంది. రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగిన ఈ సమావేశానికి లంబాడీ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు, మాజీ ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్, సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్,తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజనుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం గిరిజన సంఘాలన్నీ ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పార్టీల విభేదాలు పక్కనబెట్టి గిరిజన, బహుజన వర్గాల అభ్యున్నతికి కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచి గిరిజన సమస్యలపై పోరాడిన ఉద్యమకారులందరూ మళ్లీ ఒకేచోట కలుసుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ నాయక్, తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మైత్రి శ్రీపురం కాలనీ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు



నిర్భయవార్త ప్రతినిధి : పెద్ద అంబర్‌పేట్:

పెద్ద అంబర్‌పేట్ 52వ డివిజన్ పరిధిలోని మైత్రి శ్రీపురం కాలనీతో పాటు పలు కాలనీల అభివృద్ధి పనులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తక్షణమే నిధులు మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన అధికారిక మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే విడుదల చేశారు. ముఖ్యంగా మైత్రి శ్రీపురం కాలనీలో అత్యవసరంగా అవసరమైన భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్, బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, కమ్యూనిటీ హాల్ పైన నూతన లైబ్రరీ భవనాన్ని నిర్మించాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనితో పాటుగా హరితహారం కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్, సీసీ రోడ్డు పనులు, శ్రీ లక్ష్మీ కుటీర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం మరియు ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటు అంశాలను వివరించారు. మైత్రి శ్రీపురం కాలనీవాసుల ప్రధాన సమస్యలపై వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కాలనీ ప్రతినిధులు, స్థానిక నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంట లక్ష్మారెడ్డి, స్థానిక నాయకులు చెరుకూరి రేణుక జగన్, కాలనీ ప్రెసిడెంట్ జిల్కపల్లి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరవుతో ఇబ్బందుల్లో రైతులు..

(మొదటిపేజీ తరువాయి)

సదుపాయాల రంగాలకు రుణాలు పెంచాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 365 మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించామని.. 111 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు ఉన్నట్లు తెలిపారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలకు రుణాలు అందించాలని.. పంటల మార్పిడి, సూక్ష్మ సేద్యానికి ఆర్థిక సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు.

అదనపు ఉపాధి కల్పించేలా చర్యలు

రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు కల్పించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. 10 నుంచి 15 శాతం రైతు కుటుంబాలకు అదనపు ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు అదనంగా రూ.2 లక్షల వరకు రుణాలపై పరిశీలన చేయాలని అన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు ఇవ్వాలని నిర్దేశించారు. ఈ నెల 19 నాటికి రాజీవ్ యువ వికాసం అమలుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. రైతులు తదుపరి వ్యవసాయ సీజన్‌ను ఆత్మవిశ్వాసంతో ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

భూ రీ సర్వేలో ప్రభుత్వ భూముల్లో కబ్జాదారుల పేర్లు తొలగించాలి

ఏజెన్సీ భూ చట్టాలను ఉల్లంఘించేలా సర్వే ఉండకూడదు
ఏఎన్ఎస్ జిల్లా కన్వీనర్ కుంజా మహేష్



ములుగు నవంబర్ 10 (నీర్భయ వార్త జిల్లా ప్రతినిధి) వెంకటాపురం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న భూ రీ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ భూముల్లో అక్రమంగా సాగులో ఉన్న గిరిజనేతరుల పేర్లను అనుభవదారుల రికార్డుల నుంచి తొలగించాలని ఆదివాసి నవనిర్మాణ సేన (ఏఎన్ఎస్) జిల్లా కన్వీనర్ కుంజా మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ములుగు జిల్లా వెంకటాపురం మండల తహసీల్దార్‌కు ఏఎన్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న భూ రీ సర్వే ఏజెన్సీ ప్రాంత భూ చట్టాలైన 1917, 1/59, 1/70 చట్టాలకు విరుద్ధంగా ఉండకూడదని అన్నారు. గిరిజనేతరుల ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి సర్వే నిర్వహిస్తున్న సమయంలో, ఆయా భూముల్లో సాగు చేస్తున్న గిరిజనేతరుల పేర్లను అనుభవదారులుగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వకపోయినా, రీ సర్వేలో అనుభవదారులుగా పేర్లు నమోదు చేస్తే భవిష్యత్తులో వారికి హక్కులు కల్పించినట్లుగా భావించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసుల ప్రకారం గిరిజనుల భూ హక్కులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన గుర్తుచేశారు. రీ సర్వేలో గిరిజనేతరుల ఆక్రమణలో ఉన్న ప్రతి గుంట ప్రభుత్వ భూమిని గుర్తించి, అక్రమ ఆక్రమణదారుల పేర్లను అనుభవదారుల రికార్డుల నుంచి తొలగించాలని కోరారు. ప్రభుత్వ భూములను ప్రభుత్వ భూములుగానే రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఏజెన్సీ ప్రాంతాల్లో భూ చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు, ఎల్‌టీఆర్ కేసులు నమోదు చేయాలని అధికారులను కోరారు. ఆదివాసీల భూ హక్కులు, ఏజెన్సీ ప్రాంత చట్టాల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆదివాసి నవనిర్మాణ సేన తరఫున ప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంతి విజయ్, మండల అధ్యక్షుడు నారాయణ, కార్యకర్తలు ఇర్ప బాబు, ఇర్ప పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న తీన్మార్ మల్లన్న

బీసీ రాజ్యాధికార యాత్రలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



యాదగిరిగుట్ట: నిర్భయవార్త ప్రతినిధి :బీసీ రాజ్యాధికార సాధనే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్రలో భాగంగా భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లన్నతో పాటు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, శేరిలింగంపల్లి జనరల్ సెక్రటరీ కురుమూర్తి ముదిరాజ్, రామకృష్ణ గౌడ్, సురేష్ ముదిరాజ్, జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్ల వాసుకి, సందీప్ శాగంటి, శ్రీనివాస్, ప్రశాంత్, సోషల్ మీడియా ప్రతినిధి యాదమ్మ, ఖాజాబి, పల్లపు యాదయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ వాహనం సీజ్ -- కేసు నమోదు



నిర్భయవార్త ప్రతినిధి : **బండ నాగరాజు యాదవ్.** తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగులపల్లి శివారులో అక్రమంగా మట్టి తరలిస్తున్నారనే సమాచారం మేరకు గత రాత్రి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో నాగులపల్లి బ్రిడ్జి సమీపంలో మట్టి లోడుతో వెళ్తున్న ఒక టిప్పర్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, మట్టి తరలింపునకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేనట్లు గుర్తించారు. దీంతో నదరు టిప్పర్ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి వాహన యజమాని మరియు డ్రైవర్ అయిన వెంగలి శ్రీనివాస్, నాగులపల్లి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి, ఇసుక మరియు ఇతర ఖనిజాలను అక్రమంగా తరలించడం చట్టరీత్యా నేరం. ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అక్రమ మట్టి తరలింపు లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి సమాచారం తెలిసినట్లయితే ప్రజలు పోలీసులకు తెలియజేసి సహకరించారు

ఘట్కేసర్ చిన్నారుల గిన్నిస్ ఘనతపై ఈటల రాజేందర్ హర్షం -- కోచ్ నాగరాజుకు ఘన సత్కారం

పాల్గొన్నా ఏనుగు సుదర్శన్ రెడ్డి..



ఉప్పల్ జోనల్ నిర్భయవార్త ప్రతినిధి :మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘాట్కేసర్ సర్కిల్ ఘట్కేసర్ లో జాతీయ స్థాయిలో ఘట్కేసర్ ప్రాంతానికి చెందిన తైక్వాండో క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతూ గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఘట్కేసర్ లోని జీఎన్ఆర్ అకాడమీలో శిక్షణ పొందుతున్న బింగి శర్వాణి, బాడిని దీక్షిత్, కుతాడి ఆదిత్య, స్లైసర్ గ్లాడిస్ తైక్వాండో క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ఈ అరుదైన ఘనత సాధించారు. వీరికి తైక్వాండో కోచ్ గ్యార నాగరాజు శిక్షణ అందించారు. ఈ అరుదైన విజయాన్ని పురస్కరించుకుని విద్యార్థులు, వారి కోచ్ గ్యార నాగరాజు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నివాసానికి మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తో కలిసి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకుని తమ విజయ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ విద్యార్థుల ప్రతిభను, కోచ్ నాగరాజు కృషిని అభినందించారు. విద్యార్థులతో పాటు కోచ్ నాగరాజు ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం ఎంతో గర్వకారణమని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి, క్రమశిక్షణ, నిరంతర సాధన, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తమ తల్లిదండ్రులకు, గురువులకు, గ్రామానికి, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన తల్లిదండ్రులు, తైక్వాండో కోచ్ గ్యార నాగరాజు, జీఎన్ఆర్ అకాడమీ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఘట్కేసర్ ప్రాంతానికి చెందిన చిన్నారులు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం పట్ల స్థానికులు, గ్రామస్తులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు, కోచ్‌కు అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాములు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు సీజీఆర్ పరామర్శ

కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
కార్యకర్తలకు మనోధైర్యం.. కుటుంబాలకు భరోసా







జిన్నారం, నిర్భయవార్త ప్రతినిధి :జిన్నారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భాస్కర్, చిటుకుల బాలేష్ కుటుంబాలను సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా పార్టీ సీనియర్ కార్యకర్త దన్నారం బిక్షపతి గౌడ్ అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న గోవర్ధన్ రెడ్డి ఆయనను కూడా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ యువజన విభాగం సభ్యుడు కంది ప్రసాద్ కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.



ఆలయాల్లో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ప్రత్యేక పూజలు

భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, అయ్యప్ప స్వామి ఆలయాల్లో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ప్రత్యేక పూజలు
ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు



గుమ్మడిదల, నిర్భయవార్త ప్రతినిధి :గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి, వీరన్నగూడెంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం, అయ్యప్ప స్వామి ఆలయాలను ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ యువజన రాష్ట్ర అధ్యక్షులు శంబిపూర్ రాజు సందర్శించారు. ఆలయాలకు విచ్చేసిన శంబిపూర్ రాజుకు అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు కుమార్ గౌడ్, జనార్ధన్, ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నాయికోటి రాజేష్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెలుగుమట్ల మోడల్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి ... జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్



ఖమ్మం, నవంబర్ 10 నిర్భయవార్త రిపోర్టర్. ఖమ్మం నగరపాలక సంస్థ 15వ డివిజన్ పరిధిలోని వెలుగుమట్ల మోడల్ కాలనీలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులతో పాటు అన్ని రకాల మౌళిక వసతుల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అధికారులను ఆదేశించారు. వెలుగుమట్ల మోడల్ కాలనీని క్షేత్రస్థాయిలో సందర్శించిన కలెక్టర్, వసుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వెలుగుమట్ల మోడల్ కాలనీలో మొత్తం 300 ఇళ్లకు మంజూరు ఇవ్వడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన నివేదిక ప్రకారం ఇప్పటికే 22 ఇళ్ల నిర్మాణాలు పూర్తిగా ముగిసి ఫినిషింగ్ దశకు చేరగా, 119 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని వివరించారు. అలాగే 59 ఇళ్లు రూఫ్ లెవల్, 98 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నాయని, మిగిలిన ఇళ్ల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయిస్తున్నామని అన్నారు. లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ఇళ్ల నిర్మాణ స్టేజీని బట్టి ప్రతి సోమవారం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు వివిధ దశల్లో ఉన్న 205 ఇళ్లకు సంబంధించిన పేమెంట్లు పూర్తయ్యాయని, మిగిలిన పెండింగ్ బిల్లులను కూడా వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇళ్ల నిర్మాణ వేగాన్ని పెంచేందుకు ఇప్పటివరకు 133 మంది లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందించామని తెలిపారు. కాలనీ వాసులకు అవసరమైన ఆరోగ్య, విద్యా సదుపాయాలు కల్పించడంలో భాగంగా నిర్మిస్తున్న బస్తీ దవాఖానా, ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని, ఈ నెలాఖరు నాటికి అన్ని పనులనూ పూర్తి చేసి, కాలనీని మోడల్‌గా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలలో ఎలాంటి రాజీ పడకూడదని, ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ తనిఖీ సమయంలో హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, డీఈ కె. జగ్రామ్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ డీఈ నవ్యజ్యోతి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచంద్ర, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు దీపావళి శుభాకాంక్షలు



మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ నవంబర్ 10 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు జిల్లా కలెక్టర్ మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. అలాగే జిల్లా అభివృద్ధి, ప్రజాసేవలో అధికారులు మరింత అంకితభావంతో, సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్, కార్యదర్శి కురుమూర్తి, ఉపాధ్యక్షులు సాంబశివరావు (డీఆర్డీఓ), రవీందర్, కిషన్ నాయక్, క్రీడా కార్యదర్శి హరికృష్ణ, డీఎం (సివిల్ సప్లయ్స్) సుగుణ భాయి, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక, సీఈఓ కాంతమ్మ, డీటీఓ వెంకటేశ్వర్లు, డీపీఆర్ఓ స్వర్ణలత, ఏఎస్‌డబ్ల్యూఓ గోపిచంద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

చంద్రపురి కాలనీ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడిగా ఆర్. రాకేష్

యువ మోర్చా బలోపేతానికి కృషి చేయాలి..

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



జవహర్‌నగర్, నవంబర్ 10 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షుడిగా ఆర్. రాకేష్ నియమితులయ్యారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుందే గణేష్, బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆమోదం మేరకు బీజేవైఎం మేడ్చల్--మల్కాజిగిరి రూరల్ జిల్లా అధ్యక్షుడు రాగం అర్జున్ ఈ నియామకాన్ని ఖరారు చేశారు. ఈ మేరకు ఆయన చేతుల మీదుగా ఆర్. రాకేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాగం అర్జున్ మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో, అంకితభావంతో పనిచేస్తున్న రాకేష్‌కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఆయన నాయకత్వంలో చంద్రపురి కాలనీ డివిజన్‌లో యువ మోర్చా మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, యువతను పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాల పట్ల ఆకర్షితులను చేసి క్రియాశీలక కార్యకర్తలుగా తీర్చిదిద్దడంలో నూతన అధ్యక్షుడు కీలక పాత్ర పోషించాలని సూచించారు. నూతన అధ్యక్షుడు ఆర్. రాకేష్ మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ చంద్రపురి కాలనీ డివిజన్‌లో యువ మోర్చాను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. యువత సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అధిక సంఖ్యలో యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షుడు జోగారావు, బీజేపీ సీనియర్ నాయకులు ఉడుత సంతోష్ గుప్తా, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షుడు ఆర్. రాకేష్‌కు అభినందనలు తెలియజేశారు.

కారేపల్లి లో రైతు బహిరంగ సభ సన్నాహక విస్తృత సమావేశం రైతు మహాసభలను జయప్రదం చేయండి



కారేపల్లి నవంబర్ 10 నిర్భయవార్త రిపోర్టర్. నవంబర్ 15 నుంచి 18 వరకు జరగనున్న అఖిల భారత కిసాన్ సభ ఆల్ ఇండియా 36వ మహాసభలు జయప్రదం చేయాలని రైతు సంఘం వైరా డివిజన్ సహాయ కార్యదర్శి భూక్య వీరభద్రం పిలుపునిచ్చారు. రైతు బహిరంగ సభ సన్నాహక విస్తృత సమావేశం ఎండి ఇస్మాయిల్ అధ్యక్షతన జరగదు ఆయన మాట్లాడుతూ నల్గొండలో 15న జరగనున్న భారీ రైతు బహిరంగ సభలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 40 సంవత్సరాల తర్వాత తెలంగాణలో జరుగుతున్న మహాసభలకు ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు అవలంబిస్తున్న విధానాలు పై చర్చ భవిష్యత్తు పోరాటాలకు నాంది ప్రస్తావనగా ఈ మహాసభలు జరగనున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతు ఎదుర్కొంటున్న కరువు పరిస్థితులు మరియు వర్షాభావ తుఫాను కారణాల రీత్యా నష్టపోయిన రైతు సమస్యలపై అమెరికాతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల కారణంగా పత్తి పాల ఉత్పత్తులు మరియు ఆక్వా రైతులకు జరుగుతున్న నష్టం అన్నిటికంటే ముఖ్యంగా భారత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ మయం చేసి పేద రైతులను భూమికి దూరం చేసే కుట్ర మరియు ఫారెస్ట్ నియమాల చట్టం తీసుకొని వచ్చి అటువై హక్కుల చట్టాన్ని నీరుగార్చే విధంగా తేవడం వ్యవసాయ కార్మికులకు కీలకమైన ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చి నీరు కార్చడం పేదలను ఉపాధికి గురి చేయడం వంటి అంశాలపై చర్చించనున్నారు. ప్రాజెక్టుల పేరుతో ఎన్నికల్లో గెలిచి అదే ప్రాజెక్టులు కట్టకుండా కనీసం రైతు పంటకు సాగునీరు తాగునీరు ఇవ్వకుండా విమర్శలకే పరిమితమైన రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు నాంది పలకలు ఉన్నాయి. వీటిని ముందుకు తీసుకుపోయే లక్ష్యంతో రైతుల చైతన్యమే లక్ష్యంగా లక్షలాది మందితో జరగనున్న బహిరంగ సభ లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి దుర్గి కృష్ణ, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, కె ఉమావతి, కార్యదర్శి వర్గ సభ్యులు రేగళ్ల మంగయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్, పార్టీ నాయకులు కరపటి సీతారాములు,ముక్క సీతారాములు,పాసిని నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు ముండ్ల ఏకాంబరం,వల్లబోయిన కొండలరావు, గంగాధరని ఉపేందర్, ధరావత్ రవికుమార్, సిఐటియు నాయకురాలు వై రాధ తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి ఎస్ఐగా వి. రమేష్ బాధ్యతల స్వీకరణ


నూతన ఎస్ఐకు శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు



కారేపల్లి నవంబర్ 10 నిర్భయవార్త రిపోర్టర్ కారేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వి. రమేష్‌ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వి. రమేష్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా తోటకూరి రాంబాబు మాట్లాడుతూ.. కారేపల్లి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ చేపట్టే చర్యలకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీస్ శాఖకు తమ వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బోళ్ల రమేష్, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, పార్టీ మండల సమన్వయకర్త వాంకుడోత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్యకు ప్రభుత్వ ఆర్థిక చేయూత

ఉన్నత విద్యకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట :బండి రమేష్



కూకట్‌పల్లి, నవంబర్ 10 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: విద్య ద్వారానే సమాజంలో సమూల మార్పు సాధ్యమని, అలాంటి విద్యారంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు అండగా నిలుస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే బీసీ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు అర్హత సాధించిన రౌలకోల వంశీకి ప్రభుత్వం ఆర్థిక సాయం మంజూరు చేసింది. ఈ మేరకు మంజూరైన నిధులకు సంబంధించిన పత్రాన్ని మంగళవారం పార్టీ కార్యాలయంలో బండి రమేష్ విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధితోపాటు సమాజం, దేశ అభివృద్ధికి కూడా దోహదపడే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆర్థిక సహకారంతో విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు తమ చదువును విజయవంతంగా పూర్తి చేసి, నైపుణ్యాలు సంపాదించి తిరిగి మాతృభూమికి చేరుకోవాలని సూచించారు. ఇక్కడ తమ సేవలను అందిస్తూ దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. విదేశీ విద్యకు అర్హత సాధించి ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందిన వంశీని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పుష్పారెడ్డి, నాగార్జున, శ్రీనివాస్ బాబు, మస్తాన్ రెడ్డి, క్రాంతి, లక్ష్మయ్య, బాలరాజు, రమణ, ఆసిఫ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గ్రామం యూనిట్‌గా రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలి



నిర్భయవార్త ప్రతినిధి : **టేక్మాల్** టేక్మాల్మండలంలో క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయాలిరెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలి కౌలు రైతుల పరిస్థితి వర్ణనాతీతం.. వారినీ ఆదుకోవాలి–సుమారు 400 ఎకరాల్లో వరి, పత్తి పంటలు ఎండిపోయాయని రైతుల ఆవేదన–రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలు సేకరించిన ప్రజా సంఘాల నేతలు వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మెదక్ సిటీజన్స్ ఫోరం అధ్యక్షులు బి కొండల్ రెడ్డి,సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం,మానవ హక్కుల వేదిక నాయకులు హైమద్, రైతు స్వరాజ్య వేదిక నాయకులు భాగయ్య, టీఆర్ఎస్ నేత బట్టి అజయ్ లు డిమాండ్ చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని పంట నష్టాన్ని అంచనా వేసి రైతులందరికీ నష్టపరిహారం అందించాలని కోరారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.మంగళవారం టేక్మాల్ మండలం దన్నూరా, మల్కాపూర్, దాదాయి పల్లి గ్రామంలో ప్రజా, రైతు సంఘాల నాయకుల బృందం పర్యటించి ఎండిపోయిన వరి, పత్తి పంటలను పరిశీ లించింది. ఈ సందర్భంగా పొలాల్లో పర్యటిస్తూ రైతులతో నేరుగా మాట్లాడి సాగు పరిస్థితులు, పెట్టుబడులు, పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకుంది.గ్రామ పరిధిలో సుమారు 400 ఎకరాల్లో వరి, పత్తి పంటలు ఎండిపోయాయని రైతులు తమ ఆవేదనను బృందం ఎదుట వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల సాగు కోసం అప్పులు చేసి పెట్టుబడులు పెట్టామని, ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో పంటలు చేతికందకుండానే ఎండిపోయాయని రైతులు వాపోయారన్నారు. పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదనిరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని పేర్కొన్నారు. భూమి యజమానులకు కౌలు చెల్లించడంతో పాటు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల కోసం అప్పులు చేశారని తెలిపారు. పంట నష్టపోవడంతో కౌలు రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంట నష్టపరిహారం పంపిణీలో కౌలు రైతులను విస్మరించరాదని, సాగు చేసిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారులు కార్యాలయాల్లో కూర్చుని అంచనాలు వేయకుండా నేరుగా పొలాల్లోకి వెళ్లి పంటల వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని వారు కోరారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని పంటల వారీగా నష్టాన్ని నమోదు చేయాలని, ఎండిపోయిన పంటలతో పాటు సాగు చేసినా పంట చేతికందని రైతుల వివరాలను సేకరించాలని సూచించారు.క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా పారదర్శకంగా నష్టపరిహారం నిర్ణయించి బాధిత రైతులందరికీ తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా, రైతు, జర్నలిస్ట్ సంఘాల నేతలు భాగయ్య, నాగరాజు, సురేందర్ రెడ్డి రైతులు మంగలి బాల కిష్టయ్య,ఈశ్వర్,నరేందర్ రెడ్డి టిఆర్ఎస్ నేతలు కరాటే ప్రేమ్ కుమార్, చౌదరి భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ధాన్యం ఆరబెడితే ప్రమాదమే!

రైతులు సురక్షిత ప్రాంతాలను ఎంచుకోవాలి. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచన.



నిర్భయవార్త ప్రతినిధి :**మెదక్,టౌన్:-** రహదారులపై వరి ధాన్యం ఆరబెట్టి వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడవద్దని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు రైతులకు సూచించారు. ధాన్యం ఆరబెట్టేందుకు రహదారులను వినియోగించడం వల్ల వాహనాల రాకపోకలకు ఆటంకం కలగడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని హెచ్చరించారు.ధాన్యం చుట్టూ రాళ్లు పెట్టడం, నల్లటి పాలిథిన్ కవర్లతో కప్పడం వల్ల రాత్రివేళల్లో వాహనదారులు వాటిని గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. రైతులు ధాన్యాన్ని గ్రామ పంచాయతీ ప్రాంగణాలు, ఖాళీ స్థలాలు లేదా రహదారులకు దూరంగా ఉన్న సురక్షిత ప్రాంతాల్లో ఆరబెట్టుకోవాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలితీసుకునే ప్రమాదం ఉందని, రైతులు తమ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

పేరు గల్లంతైన ఓటర్లకు మరో అవకాశం

అర్హులెవరూ ఓటు హక్కు కోల్పోవద్దు. ఫారాలు సమర్పించాలి.. జాబితాలు మరోసారి ప్రదర్శన. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



నిర్భయవార్త ప్రతినిధి :**మెదక్ టౌన్ :-** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026లో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. గైర్హాజరు, వలస, మరణం, డూప్లికేట్‌గా గుర్తించిన కారణాలతో జాబితాలో పేర్లు చేర్చని వారిలో అర్హులైన ఓటర్లు తిరిగి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మెదక్ పట్టణంలోని దయారాలో ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్లు తమ వివరాలతో కూడిన ఎలక్టోరల్ ఫారాలను పూర్తిచేసి సంబంధిత బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)కు అందజేయాలని సూచించారు. ఫారాలు అందని ఓటర్ల బూత్‌వారీ జాబితాలను పోలింగ్ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాలు, ఇతర ముఖ్యమైన బహిరంగ ప్రదేశాల్లో మరోసారి ప్రదర్శిస్తామని వెల్లడించారు.ఓటరు నివాసం మారకుండా అదే ప్రాంతంలో ఉంటే గతంలో ఫారం సమర్పించకపోవడానికి గల కారణాలను పేర్కొంటూ అనుబంధం–బి ప్రకటనతో పాటు పూర్తిచేసి సంతకం చేసిన ఫారాన్ని సంబంధిత ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లేదా బీఎల్ఓకు అందజేయవచ్చన్నారు. ఓటరు స్వయంగా లేదా కుటుంబంలోని వయోజన సభ్యుల ద్వారా ఫారం సమర్పించేందుకు అవకాశం ఉందని తెలిపారు.అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకుంటామని, అదే సమయంలో డూప్లికేట్ ఓటరు నమోదుకు తావులేకుండా జాగ్రత్తలు పాటిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నార

గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయమే కీలకం

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి -- ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకర్‌పల్లి మండల సమీక్షా సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం



శంకర్‌పల్లి నిర్భయవార్త ప్రతినిధి :గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం ఎంతో కీలకమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని శంకర్‌పల్లి మండల సమీక్షా సమావేశం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించగా, ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు, గ్రామ కార్యదర్శులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామాల్లో గతంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సర్పంచుల ద్వారా క్షేత్రస్థాయి వివరాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో ఇంకా పూర్తి కావాల్సిన పనులను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వాటిని సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి, విద్యుత్ సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నందున ప్రజలు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీరు, విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు దాదాపుగా పూర్తయ్యాయని, మిగిలిన పనులను విడతల వారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.**రైతులకు రుణ సదుపాయాలు..** పీఏసీఎస్ చైర్మన్ బొల్లారం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు తక్కువ వడ్డీకే బంగారు రుణాలతో పాటు ఇతర రుణ సదుపాయాలను అందిస్తున్నామని తెలిపారు. పీఏసీఎస్‌లో లాకర్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలి..సర్పంచుల సంఘం అధ్యక్షుడు, పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కోరారు. సర్పంచులు క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలు, సూచనలకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా ఇరిగేషన్, అంగన్‌వాడీ శాఖల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోవిందమ్మ, గోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొల్లారం వెంకట్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మొకిల పీఏసీఎస్ చైర్మన్ గౌండ్ర సత్యం, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మడపతి చంద్రమౌళి, పిల్లిగుండ్ల సర్పంచ్ స్వాతి కాంత్‌రెడ్డి, సంకేపల్లి గోపాల్, సంకేపల్లి సర్పంచ్ శ్రీనివాస్, అంతప్పగూడ సర్పంచ్ బీరయ్య, చందిప్ప సర్పంచ్ మల్లికార్జున్, మొకిల సర్పంచ్ శేఖర్, గోపులారం సర్పంచ్ రవీందర్‌రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ బలవంత్‌రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.అలాగే తహసీల్దార్ సురేందర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌తో పాటు వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక, ప్రాథమిక విద్య, వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, రెవెన్యూ, పౌరసరఫరాలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రహదారులు–భవనాలు, ఉపాధి హామీ, చిన్న నీటిపారుదల, ఇరిగేషన్, అటవీ, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన హౌసింగ్ తదితర శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

అక్రమ బోర్ల పై మండల రెవెన్యూ అధికారులు సీరియస్ యాక్షన్..

కాప్రా లో అనుమతి లేని రెండు బోర్ వెల్స్, అక్రమ బోరు నీటి సరఫరా చేస్తున్న తొమ్మిది పైప్లైన్లు సీజ్.



ఉప్పల్ జోనల్ నిర్భయవార్త ప్రతినిధి :మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కాప్రా సర్కిల్ కాప్రా మండల పరిధిలోని అనుమతి లేని బోర్ వెల్స్ మరియు అక్రమ బోర్ నీటి సరఫరా చేస్తున్న వారి పై కాప్రా తాసిల్దార్ మతిన్ ఆదేశానుసారం కాప్రా మండల్ లో మంగళవారం కాప్రా వెస్ట్రన్ బిల్స్ లో రెండు బోర్ వెల్స్ మరియు మాణిక్యేశ్వర నగర్ లో నాలుగు, ఎల్లారెడ్డి గుడా లో నాలుగు దుర్గా నగర్ లో ఒకటి మొత్తం తొమ్మిది బోర్ నీటి సరఫరా చేస్తున్న పైప్లైన్లని కాప్రా రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్వర్ణలత రెడ్డి సీజ్ చేశారు. ఈ నందర్భంగా రెవిన్యూ అధికారులు మాట్లాడుతూ అనుమతి లేకుండా బోర్ వెల్స్ వేసిన అక్రమ బోర్ నీటి సరఫరా చేసిన కఠినమైన చర్యలు తీసుకుంటూ సీజ్ చేస్తామని తెలియజేస్తూ అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం హెచ్చరిస్తున్నారు.

పేద కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.60 వేల ఆర్థిక సాయం

నల్లవల్లి ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి చొరవతో చెక్కు అందజేత



గుమ్మడిదల,నిర్భయవార్త ప్రతినిధి : నల్లవల్లి ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి చొరవతో బొడ్డు ఈశ్వరయ్య కుమారుడు బొడ్డు వికాస్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ. 60 వేల ఆర్థిక సాయం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆపద సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిత శ్రీనివాస్, బొడ్డు కృష్ణ, ఎడ్లకాడి సత్యనారాయణ, తేజ, కొత్తపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

-మాయమాటలతో అధికారంలోకి..
-మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.



నారాయణ్ ఖేడ్ నిర్భయవార్త ప్రతినిధి :కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యంగా మారిందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ప్రెస్మీట్లో మాట్లాడారు. ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి, ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని గాలికి వదిలి అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు జిల్లాకు వచ్చి నారాయణఖేడ్ కి ఎలాంటి నిధులు ఇవ్వకపోవడం నారాయణఖేడ్ అభివృద్ధి పైన వాళ్లకు ఉన్న చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే నారాయణఖేడ్ అభివృద్ధిలో దూసుకుపోయిందని చెప్పారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజలకు తాగునీరు కూడా ఇచ్చే పరిస్థితి లేదని, గ్యారెంటీలో ఏ ఒక్క గ్యారెంటీని అమలు చేయకుండా రైతులను, వివిధ వర్గాల ప్రజల ప్రజల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రజలు సహించరని చెప్పారు. ప్రెస్ మీట్ లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షాన నిలబడే నాయకుడు సురేష్

బీ ఆర్ టీ యు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్



మేడ్చల్ నిర్భయవార్త ప్రతినిధి :ఎప్పటికప్పుడు కార్మికుల పక్షాన నిలబడుతూ, వారి సమస్యల పరిష్కారానికి మేడ్చల్ నియోజకవర్గ బీ ఆర్ టీ యు అధ్యక్షుడు వై. సురేష్ కృషి మరువలేనిదని మేడ్చల్ జిల్లా బీ ఆర్ టీ యు అధ్యక్షులు సంబు ప్రభాకర్ కొనియాడారు. సోమవారం వై. సురేష్ పుట్టినరోజు సందర్భంగా సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో బీ ఆర్ టీ యు నాయకులు, పలువురు కార్మికులు సురేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులకు అండదండగా ఉంటూ సేవలందిస్తున్న సురేష్ లాంటి నాయకుడు ఈనాటి సమాజానికి ఎంతో మేలు అన్నారు. ఇలానే మరిన్ని పదవులు అధిరోహిస్తూ సురేష్ మరింత అభివృద్ధి చెందాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, రాజేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శంకర్ కుటుంబానికి అండగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

మృతుడి అంత్యక్రియల కోసం రూ.5 వేల ఆర్థిక సాయం



నిర్భయవార్త ప్రతినిధి :**మెదక్ టౌన్ :-** ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలుస్తూ బీఆర్ఎన్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. మెదక్ పట్టణంలోని 21వ వార్డు ఫతేనగర్‌కు చెందిన మాసాయిపేట.శంకర్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. శంకర్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిర్వహణకు ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో రూ.5 వేల నగదును స్థానిక నాయకుల ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రమోహన్ గౌడ్, మహేష్, అజ్జర్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేటలో వ్యాపారులతో ముచ్చటించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వ్యాపారుల సమస్యలు అడిగి

తెలుసుకున్న ఎమ్మెల్యే నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో వ్యాపారాలు మందగించాయని వ్యాపారుల ఆవేదన



సదాశివపేట నిర్భయవార్త ప్రతినిధి : సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో సంగారెడ్డి ఎమ్మెల్యే శ్రీ చింత ప్రభాకర్ పర్యటించారు దీపావళి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని వివిధ వాణిజ్య వ్యాపార సంస్థల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని వ్యాపారులకు దీపావళి శుభాకాంక్షలుతెలిపారుఅనంతరం పట్టణంలోని ప్రధాన వాణిజ్య ప్రాంతాల్లో పర్యటిస్తూ వివిధ దుకాణాల యజమానులు వ్యాపారులను ఆప్యాయంగా పలకరించారు. వ్యాపారాలు ఎలా కొనసాగుతున్నాయి ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులు ఎలా ఉన్నాయి? వినియోగదారుల కొనుగోలు శక్తి ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వ్యాపారులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు గతంతో పోలిస్తే నిత్యావసర సరుకుల ధరలు గణనీయంగా పెరగడంతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరిగిందని దాని ప్రభావం వ్యాపారాలపై కూడా పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో కొనుగోళ్లు తగ్గిపోయాయని, గతంలో మాదిరిగా వ్యాపారం జరగడం లేదని తెలిపారు ప్రజల చేతుల్లో డబ్బులు లేకపోవడంతో చిన్నచిన్న వ్యాపారాలు సైతం ఇబ్బందులుఎదుర్కొంటున్నాయని వివరించారుఅదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వ పాలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై పలువురు వ్యాపారులు స్పందిస్తూ ప్రస్తుత ప్రభుత్వ పాలనలో నిత్యావసర ధరల పెరుగుదలతో పాటు వివిధ రంగాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మార్కెట్‌లో వ్యాపార లావాదేవీలు ఆశించిన స్థాయిలో సాగడం లేదని తమ అభిప్రాయాలను వెల్లడించారు. వ్యాపారుల వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే బసంతి ర్యాగల్లా అశోక్ మల్లికార్జున సుధాకర్ బోనగిరి సంగమేష్ నిజాంపురం రవి అశోక్బిభువనగిరి చందర్ కోర్టుకే విశ్వనాథ్ సంతోష్ సారపు శ్రీనివాస్ కిష్టప్ప సేతు మొట్లకుంట నారాయణ రవి జీర్లపల్లి, వెంకన్న సంగారెడ్డి పేట, మధుసూదన్ గాజుల కృష్ణ, సింగారం జగన్ కృష్ణ కార్యక్రమంలో దిద్దిగే నగేష్,చీల మల్లన్న, మల్లికార్జున వంశీ సంక్షయ్, గౌడ్ జగదీష్, చింత గోపాల్, అంజయ్య, నాగుల విజయ్ వీరేశం కలీం పటేల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అట్టేపల్లి రామప్రభు బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం



మియాపూర్, నవంబర్ 10 నిర్భయవార్త ప్రతినిధి :బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా అట్టేపల్లి రామప్రభు తన టీమ్ సభ్యులతో కలిసి తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ఆత్మీయంగా ముచ్చటించారు. పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై విశ్వాసంతో బీఆర్ఎస్ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగాలని, పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలనే సంకల్పాన్ని ఈ భేటీ చాటిచెప్పింది. ఈ సమావేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ హనీఫ్, సగ్గం బిక్షపతి, శనిగరపు శ్రీనివాస్, మోహన్, యాకన్న, దాసు నాయక్, సాయి గౌడ్, కె. శ్రీను, టి. ప్రదీప్, శేఖర్, భీమ్‌రాజ్, శ్రీను, రమేష్, రవి, పవన్, శ్రీరామ్, ప్రశాంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.


భూములు కోల్పోయే రైతులకు పరిహారం అందించాలి

రోడ్ల నిర్మాణ భూసేకరణలో పారదర్శకత పాటించాలి
పరిహారం చెల్లింపుల్లో జాప్యం చేయొద్దు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



నిర్భయవార్త ప్రతినిధి :**మెదక్,టౌన్ :-** జాతీయ రహదారుల నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు, భూ యజమానులకు నిబంధనల ప్రకారం తగిన నష్టపరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి జాతీయ రహదారుల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రామాయంపేట నుంచి సిద్దిపేట పరిధిలో చేపడుతున్న 765-ణ, 765-ణ+ జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రోడ్ల నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులు, భూ యజమానులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. భూసేకరణలో భాగంగా భూముల సర్వే, రెవెన్యూ రికార్డుల పరిశీలన పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూములు కోల్పోతున్న బాధితుల వివరాలను సమగ్రంగా సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిహారం చెల్లింపుల్లో అనవసర జాప్యానికి తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజా ప్రయోజనాల కోసం చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు ముందుకు సాగడంతోపాటు భూములు కోల్పోతున్న రైతుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. భూసేకరణ ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమీక్షలో జాతీయ రహదారుల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ సమితి ఆత్మగౌరవ బ్యానర్ తొలగింపు పై ఎస్సీ కమిషన్ కు గగన్ కుమార్..



ఉప్పల్ జోనల్ నిర్భయవార్త ప్రతినిధి : మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కాప్రా సర్కిల్ గణేష్ ఉత్సవ సమితి ఆత్మగౌరవ బ్యానర్ తొలగింపు అంశంపై ఎస్సీ కమిషన్‌ను సంప్రదించిన కన్వీనర్ తాడూరి గగన్ కుమార్‌గణేష్ ఉత్సవ సమితి ఆత్మగౌరవ బ్యానర్‌ను తొలగించిన విషయంపై న్యాయం కోరుతూ, తేదీ 22-09-2026 నాడు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదుకు సంబంధించిన ప్రస్తుత స్థితిని తెలుసుకోవడానికి మంగళవారం మరోసారి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషన్ కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషన్ అధికారులను కలిసి ఫిర్యాదు పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకోగా, ఈ ఫిర్యాదుపై వారం రోజుల్లోగా కమిషన్ స్పందించే అవకాశం ఉందని తెలియజేశారు. గణేష్ ఉత్సవ సమితి ఆత్మగౌరవానికి సంబంధించిన ఈ అంశంలో న్యాయం జరిగే వరకు చట్టబద్ధంగా మా పోరాటాన్ని కొనసాగిస్తామని గగన్ కుమార్ తెలిపారు.



అల్లుడిని చూసి మామ గర్వంగా!

'రామాయణం'లో రణ్‌బీర్ కపూర్ నటన చూసి మహేశ్ భట్ భావోద్వేగానికి గురయ్యారు. ముఖ్యంగా రాముడిని 14 ఏళ్లు వనవాసానికి పంపే సన్నివేశం ఆయనను కదిలించిందని భార్య సోనీ రజ్దాన్ వెల్లడించారు. అల్లుడి నటనపై మహేశ్ గర్వపడుతుండగా, భర్త కష్టాన్ని అలియా భట్ కూడా ప్రశంసించారు తండ్రులు ఎంతో గర్విస్తారు. వారతస్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని సంతోషిస్తారు. ఒకవేళ తనయులు సక్సెస్ కాకపోతే ఆ లెగసీని వారసురాళ్లు అందుకుని ముందుకు తీసుకెళుంటారు. తాజాగా బాలీవుడ్ లెజెండరీ దర్శక, నిర్మాత మహేష్ భట్ విషయంలో అదే



జరుగుతోంది. భట్ ఫ్యామిలీ వారసురాలిగా ఎంట్రీ ఇచ్చిన అలియాభట్ బాలీవుడ్ లో ఎంత గొప్ప సక్సస్ సాధించిందో తెలిసిందే. బాలీవుడ్ సహా హాలీవుడ్ లోనూ అవకాశాలు అందుకుని కెరీర్ ని ముందుకు తీసుకెళ్తుంది. వ్యక్తిగత జీవితంలో అలియాభట్ అంతే సంతోషంగా ఉంది. ప్రేమించిన చెలికాడు రణబీర్ కపూర్ ని వివాహం చేసుకుని మాతృత్వాన్ని ఆస్వాదిస్తుంది. ఇక బాలీవుడ్లో రణబీర్ కపూర్ సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. భట్ ఫ్యామిలీ అల్లుడు కాకముందే బాలీవుడ్ లో తానేంటో నిరూపిం చుకున్నారు. ఇటీవలే అతడు హీరోగా నటించిన రామాయణం మొదటి భాగం రిలీజ్ అయి గ్రాండ్ విక్టరీ అందుకు న్న సంగతి తెలిసిందే. ఇందులో రాముడి పాత్రలో రణబీర్ కపూర్ నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. దీనికి సంబంధించి మహేష్ భట్ సతీమణి, నటి సోని రాజ్దాన్ తాజాగా సోషల్ మీడియా వేదికగా మహేష్ భట్ రియాక్షన్ రివీల్ చేసారు. -నా వద్ద రాముడు ఉన్నాడు అంటూ గర్వంగా రాసుకొచ్చారు. అల్లుడి అద్భుతమైన నటనను చూసి మహేష్ భట్ ఎంతగానో గర్విస్తున్నారని పేర్కొన్నారు. సినిమా చూస్తున్నంత సేపు మహేష్ భట్ లీనమైపోయారని..ముఖ్యంగా ఇంటర్వెల్ సన్నివేశానికి ముందు రాముడిని 14 ఏళ్లు వనవాసానికి పంపే ఘట్టం తనను ఎంతగానో కదిలించిందన్నారు. గొంతు పూడుకుపోయిందని.. కంట్లో నీళ్లు రాకుండా ఆపుకోవడానికి చాలా ప్రయత్నించానని మహేష్ భట్ ఇప్పటికే ఇంటర్వ్యూలో ఓపెన్ అయ్యారు. థియేటర్లో పక్కన యంగ్ మేకర్స్, రైటర్స్ ఉన్నారని తెలిసి కూడా తాను కన్నీళ్లను ఆపుకోలేకపోయానని మహేష్ భట్ భావోద్వేగానికి గురయ్యారు. ఒక సినిమా మనిషిని ఎంత గొప్పగా కదిలి స్తుందన్నదానికి ఇదోక మచ్చు తునుక. భట్ మాటల్ని బట్టీ రణబీర్ నటన విషయంలో ఎంత గర్వాంగా ఫీలవుతున్నారు? అన్నది అతడి మాటల్ని బట్టి అర్థమవుతుంది. అలాగే ఆలియా భట్ కూడా భర్త నటనపై ప్రశంసల జల్లు కురిపించారు. -ఈ సినిమా కోసం నువ్వు సర్వస్వంధారబోశావు. అయినా మీ పాప రాహా కోసం నీలో ప్రేమ అలాగే మిగిలి ఉంది- అంటూ ఆలియా ఓ క్యూట్ పోస్ట్ షేర్ చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం ప్రతి ఒక్కరూ ప్రాణం పెట్టి పనిచేసారని కొనియాడారు.

'రామాయణం' బుకింగ్స్.. ఒక్క రోజులో 16 లక్షల టికెట్లు!

రణబీర్ కపూర్, సాయి పల్లవి, యష్ నటించిన 'రామాయణం' బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. బుక్‌మైషోలో 24 గంటల్లో 16.6 లక్షల టికెట్లు అమ్ముడై కొత్త రికార్డు సృష్టించినట్లు సమాచారం. పుష్ప 2, ధురంధర్ 2 రికార్డులను కూడా అధిగమించినట్లు తెలు స్తోంది. ప్రపం చవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసిన ఈ సినిమాకు నితీష్ తివారీ దర్శకత్వం వహి ంచారు.రణబీర్ కపూర్, సాయి పల్లవి, యష్ నటిం చిన 'రామాయణం' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తోంది. విడుదలకు ముందే ఈ సినిమాపై ఉన్న అంచనాలు ఓపెనింగ్స్‌లో కనిపించాయి. అయితే మొదటి రోజు వసూళ్లతోనే సరిపెట్టకుండా బుకింగ్స్‌లోనూ సినిమా కొత్త రికార్డులు అందుకుంటోంది. లేటెస్ట్ గా బుక్‌మైషోలో 'రామాయణం' సాధించిన ఓ రికార్డు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. 5 బుక్‌మైషో ప్లాట్‌ఫామ్‌లో 24 గంటల వ్యవధిలో ఏకంగా 16.6 లక్షల టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. ఇప్పటివరకు ఈ ప్లాట్‌ఫామ్‌లో ఒక సినిమాకు రోజులో అమ్ముడైన అత్యధిక టికెట్ల నెంబర్ ఇదేనని చెబుతున్నారు. గతంలో భారీ ఓపెనింగ్స్ సాధించిన సినిమాల రికార్డులను కూడా 'రామాయణం' దాటేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా విడుదలైన తర్వాత కూడా ఈ స్థాయిలో బుకింగ్స్ రావడం విశేషం. నార్మల్ గా భారీ సినిమాలకు అడ్వాన్స్ బుకింగ్స్‌లో మంచి జోరు కనిపిస్తుంది. మొదటి రోజు, వీకెండ్ షోలకు ఎక్కువగా టికెట్లు అమ్ముడవుతుంటాయి. కానీ 'రామాయణం' విషయంలో విడుదల తర్వాత కూడా ప్రేక్షకులు థియేటర్లకు వెళ్తున్నారు. అందుకే ఒక్కరోజులో ఇంత భారీ సంఖ్యలో టికెట్లు అమ్ముడయ్యాయి. సినిమాకు ఉన్న క్రేజ్‌తో పాటు బుకింగ్స్ జోరు కూడా వసూళ్లకు కలిసొస్తోంది. నితీష్ తివారీ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటించారు. రావణుడి పాత్రలో యష్ కనిపించారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి విజువల్ ఎఫెక్ట్స్ హైలెట్ గా నిలిచాయి. ముఖ్యంగా యుద్ధ సన్నివేశాలు, భారీ సెట్స్ కోసం చిత్రబృందం పెద్ద ఎత్తున ఖర్చు చేసింది. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నిపుణులు కూడా ఈ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేశారు.మరోవైపు 'రామాయణం' ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే భారీ స్థాయికి చేరుకున్న ఈ సినిమా బుకింగ్స్‌లోనూ రికార్డు సృష్టించడం నిర్మాతలకు కలిసొచ్చే విషయమే. ముఖ్యంగా హిందీతో పాటు ఇతర భాషల్లోనూ విడుదల కావడంతో దేశవ్యాప్తంగా ఎక్కువ థియేటర్లలో ప్రేక్షకులకు అందుబాటులో ఉంది. ఇప్పటికే 'రామాయణం' బుకింగ్స్‌లో పుష్ప 2, ధురంధర్ 2 వంటి భారీ సినిమాల రికార్డులను దాటినట్లు తెలుస్తోంది.



పవన్ కళ్యాణ్ -- అన్నా కొణిదెల మధ్య రెండు నెలల్లోనే ఏమైపోయింది?

పవన్ కళ్యాణ్, అన్నా కొణిదెల విడిపోతున్నారనే వార్తలు అభిమానుల్లో చర్చకు దారితీశాయి. సెప్టెంబర్ 2న పవన్ పుట్టినరోజుకు అన్నా ప్రేమగా శుభాకాంక్షలు చెప్పడంతో, కేవలం రెండు నెలల్లోనే ఏం మారిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాయి ధరమ్ తేజ్ నిశ్చితార్థ వేడుకకు ఇద్దరూ హాజరుకాకపోవడం కూడా అనుమానాలకు కారణమైంది. అయితే విడిపోవడానికి గల కారణాలపై స్పష్టత లేదు. సినీ సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాల్లో జరిగే పరిణామాలు ఎప్పుడూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతుంటాయి. ముఖ్యంగా ఎంతోకాలం కలిసి జీవించిన జంట విడిపోతున్నట్లు ప్రకటిస్తే అందరిలోనూ ఎన్నో ప్రశ్నలు మొదలవుతాయి. ఇప్పుడు పవన్ కళ్యాణ్, అన్నా కొణిదెల విడిపోవాలనే నిర్ణయం కూడా ఫాన్స్ దగ్గర నుంచి ఎన్నో అనుమానాలు తెచ్చిపెడుతున్నాయి. 13 ఏళ్ల వైవాహిక జీవితానికి ముగింపు పలుకుతున్నట్లు వార్తలు రావడంతో అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. అయితే అందరినీ ఎక్కువగా ఆలోచింపజేస్తున్న విషయం మాత్రం ఒక్కటే. కేవలం రెండు నెలల్లోనే అసలు ఏమైపోయింది అని. పవన్ కళ్యాణ్, అన్నా కొణిదెల 2013 సెప్టెంబర్‌లో వివాహం చేసుకున్నారు. రష్యాకు చెందిన అన్నా లెజ్నెవాతో పవన్ హైదరాబాద్‌లో ప్రత్యేక వివాహ చట్టం ప్రకారం ఒక్కటయ్యారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇన్నేళ్ల పాటు కలిసి జీవించిన ఈ జంట ఇప్పుడు విడిపోవాలని నిర్ణయించుకోవడం అభిమానులను షాక్ కి గురి చేసింది. అయితే ఈ వార్తలో అందరి



దృష్టిని ఆకర్షిస్తున్న మరో విషయం ఏమిటి అంటే.. గత రెండు నెలల్లో జరిగిన పరిణామాలు. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అన్నా కొణిదెల సోషల్ మీడియాలో చాలా చాలా ప్రేమగా.. శుభాకాంక్షలు తెలిపారు. భర్తతో కలిసి దిగిన ఫొటోను పంచుకుంటూ ఆయనపై ప్రశంసలు కురిపించారు. ఎంతోమంది హృదయాల్లో పవన్‌కు ప్రత్యేక స్థానం ఉందని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. అంతేకాదు మెగా ఫ్యామిలీ గురించి కూడా ఎన్నో మంచి పోస్టులు పెడుతూ వచ్చింది. కానీ ఇప్పుడు విడిపోతున్నట్లు వార్తలు రావడంతో ఆ పాత పోస్టును అభిమానులు గుర్తు చేసుకుంటున్నారు. రెండు నెలల క్రితం ఎంతో ప్రేమగా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన అన్నా ఇప్పుడు విడిపోవాలని ఎందుకు నిర్ణయించుకున్నారు.. ఈ తక్కువ సమయంలో ఏమైనా మార్పులు చోటుచేసుకున్నాయా.. అనేది అందరిలో అందరిలో మొదలైన ప్రశ్న. ఇదే సమయంలో సాయి ధరమ్ తేజ్ నిశ్చితార్థ వేడుకకు పవన్ కళ్యాణ్ హాజరుకాకపోవడం, అన్నా కొణిదెల కూడా ఆ వేడుకలో కనిపించకపోవడంతో కొందరు అభిమానుల్లో అనుమానాలు మొదలయ్యాయి. ఈ ఎంగేజ్‌మెంట్ కి ముందే వీళ్ళిద్దరూ విడిపోవాలని ఫిక్స్ అయి ఉంటారని.. కానీ దానికి గల కారణాలు మాత్రం ఏమిటి అని అభిమానులు తెగ ఆలోచిస్తున్నారు. మొత్తానికి వీళ్లిద్దరిలో ఎవరో ఒకరు.. విడాకులకు గల కారణం చెప్పేవరకు.. ఎవరికి క్లారిటీ రాదేమో

లంకేశ్వరుడి గెటప్ కోసం యష్ పడిన కష్టం ఇదే!

'రామాయణం'లో రావణుడి పాత్ర కోసం యశ్ భారీ కాస్ట్యూమ్స్ ధరించినట్లు డిజైనర్ సానియా సర్ధారియా వెల్లడించారు. సాధారణ సన్నివేశాల్లో దుస్తులు, ఆభరణాల బరువు 16 నుంచి 20 కిలోలు ఉండేదని, ప్రత్యేక సన్నివేశాల్లో 30-33 కిలోలకు చేరేదని తెలిపారు. ఇక రావణుడి కిరీటం బరువు 1.8 కిలోలని, ఇంతటి బరువుతోనూ యశ్ ఓపికగా షూటింగ్‌లో పాల్గొన్నారని ప్రశంసించారు. ఇటీవలే బాలీవుడ్ -రామాయణం- మొదటి భాగం ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. సినిమాలో అన్ని పాత్రలకు మంచి గుర్తింపు దక్కింది. ప్రత్యేకించి లంకేశ్వరుడి పాత్ర పోషించిన పాన్ ఇండియా స్టార్ యశ్ పాత్ర క్రేజ్ మాత్రం మాములుగా లేదు. రాముడి పాత్రను మించి సినిమాలో ఈ పాత్ర హైలైట్ అవుతుంది. రావణాసురుడి ఆహార్యంలో అదరగొట్టాడు. ఈ పాత్ర కోసం యశ్ ఎంతో శ్రమించాడు. ఆ లుక్ కోసం ప్రత్యేకంగా వర్కౌట్లు చేసాడు. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పాత్రకు సంబంధించిన మేకోవర్ పై ఆసక్తిర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పాత్ర కోసం యష్ ధరించిన దుస్తులు, ఆభరణాల బరువు తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఈ చిత్రంలో రావణాసురుడి పాత్రకు కాస్ట్యూమ్ అండ్ స్టైలిస్ట్‌గా వ్యవహరించిన సానియా సర్ధారియా ఆ విషయాలు రివీల్ చేసారు. సినిమాలో చాలా సన్నివేశాల్లో యష్ ధరించిన సాధారణ దుస్తులు .. జ్యువెలరీ బరువే 16 నుండి 20 కేజీల వరకు ఉండేదని తెలిపారు. లంకేశ్వరుడి రాజసానికీ, అసుర చక్రవర్తి గంభీర్యానికి తగ్గట్టుగా ఈ డిజైన్లు రూపొందించినట్లు పేర్కొన్నారు. అయితే కొన్ని ప్రత్యేకమైన సన్నివేశాల్లో యష్ వేసుకున్న కాస్ట్యూమ్స్ బరువు ఏకంగా 30 -33 కేజీల వరకు పెరిగిందని కాస్ట్యూమ్ డిజైనర్ వెల్లడించారు. ముఖ్యంగా లంకలో రాచరిక సన్నివేశాలు, వివాహ ఘట్టాలు, శూర్పణఖ పెళ్లి నేపథ్య సన్నివేశాల కోసం రూపొం దించిన భారీ రాయల్ అవుట్‌ఫిట్స్ అత్యంత బరువైనవిగా నిలిచాయని తెలిపారు. అంతటి భారీ బరువును మోస్తూ యష్ సెట్స్‌లో నటించడం యూనిట్ ని ఎంతగానో ఆకట్టుకుందన్నారు. అయితే మొత్తం కాస్ట్యూమ్స్ డిజైనింగ్‌లో అత్యంత క్లిష్టంగా మారిన అంశం రావణాసురుడి -కిరీటం- అని సానియా తెలిపారు. తలపై ధరించే కిరీటం ఎంత బరువుగా ఉంటే నటుడికి అంత ఇబ్బందికరంగా ఉంటుందని..అందుకని దాన్ని సాధ్యమైనంత తేలికగా చేయడానికి అనేక మార్గాలు అన్వేషించామన్నారు. 3డీ మోడల్స్ ద్వారా రకరకాల ప్రయోగాలు చేసినా? కిరీటం బరువును 1.8 కేజీల కంటే తగ్గించడం సాధ్యప డలేదన్నారు. అంత బరువైన కిరీటం 33 కేజీల దుస్తులు ధరించడం వల్ల శరీర కదలికలకు తీవ్రమైన పరిమితులు ఏర్పడినా? యష్ ఎంతో ఓర్పుతో నవ్వుతూ షూటింగ్‌లో పాల్గొన్నారని డిజైనర్ ప్రశంసించారు. అయితే ఆ కష్టానికి తగ్గ ఫలితం దక్కింది. సినిమాలో అన్ని పాత్రలు ఒక ఎత్తు అయితే? యశ్ పోషించిన రావణాసురిడి పాత్ర వాట న్నింటిని బీట్ చేసింది. ప్రతి నాయక పాత్ర అయినా? కథానుగుణంగా దర్శకుడు నితీష్ తివారీ ఆ పాత్రను తీర్చిదిద్దిన వైనం విమర్శకుల ప్రశంసలు అందుకునేలా చేసింది.



త్వరలో పెళ్లి పీటలెక్కనున్న 'ఇరుముడి' భామ..?

తమిళ నటి ప్రియా భవానీ శంకర్ తన బాయ్‌ఫ్రెండ్ రాజ్‌వెల్ రాజ్‌ను త్వరలోనే వివాహం చేసుకోబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రియా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ప్రీ-వెడ్డింగ్ వేడుకలకు సంబంధించిన ఫోటోలను పంచుకోవడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. సాంప్రదాయ దుస్తులలో, మెడలో మల్లెపూల దండలతో ఉన్న ఫోటోలతో పాటు, చేతులకు గోరింటాకు పెట్టుకున్న దృశ్యాలను ఆమె అభిమానులతో పంచుకుంది.అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య ఈ వేడుకలు ఎంతో వేడుకగా ప్రారంభమైనట్లు తెలుస్తోంది. కాలేజీ రోజుల నుంచే ప్రేమలో ఉన్న ఈ జంట, దాదాపు పదేళ్లకు పైగా సహజీవనం కొనసాగిస్తూ 2022లోనే ఒక కలల గృహాన్ని కూడా కొనుగోలు చేశారు. పెళ్లి తేదీ మరియు వేదికను అధికారికంగా వెల్లడించనప్పటికీ, ఈ వివాహ వేడుకను కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత ఆత్మీయుల మధ్య నిరాడంబరంగా నిర్వహించాలని భావిస్తున్నారట.ప్రియా భవానీ శంకర్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ఆమె పంచుకున్న ఫోటోలు నెట్టింట వైరల్ అవ్వడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక రీసెంట్‌గా ఆమె 'ఇరుముడి' సినిమాతో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే.



Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State.
Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197